


# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY



ఆవుల పుల్లారెడ్డి సేవా సమితి
రి.నెం. 119/2015
ఆళ్లగడ్డ, కర్నూలు జిల్లా
ఉచిత కళ్యాణ మండపం
స్వయం ఉపాధి శిక్షణ
ఉచిత రక్తదానము
ఉచిత న్యాయ సలహాలు
ఉచిత కంప్యూటర్ శిక్షణ
సంప్రదించవలసిన చిరునామా
ఆవుల విజయభాస్కర రెడ్డి
ఆళ్లగడ్డ
9440232308,9494498787



PUBLISHED FROM KURNOOL | ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర్ రెడ్డి | మంగళవారం 04-10-2022 | సంపుటి : 04 | సంచిక : 41 | పేజీలు : 4 | వెల : రూ 3-00


## నేటితో ముగియనున్న
# శరన్నవరాత్రులు

### పలు ఆలయాల్లో అమ్మవారికి ఘనంగా పూజలు
### కనకదుర్గగా దర్శనమిచ్చిన బెజవాడ దేర్గమ్మ
### సూర్యప్రభ వాహనంపై ఊరేగిన శ్రీవారు

విజయవాడ,అక్టోబర3 దేశవ్యాప్తంగా దసరా శరన్నవరాత్రి వేడుకల్లో మునుపటి ఉత్సాహం కానవచ్చింది. మంగళవారంతో శరన్నవరాత్రి ఉత్సవాలు ముగియ నున్న వేళ తెలుగు రాష్ట్రాల్లో అమ్మ వారి ఆలయాల్లో ప్రత్యేక పూజలతో ఆకట్టుకున్నాయి.. బెజవాడ కనకదు ర్గతో పాటు శ్రీశైలం, మహానంది, ఆలంపూర్, శ్రీకాళహస్తి, బాసర,వేములవాడ,వరంగల్ భద్రకాళి తదితర పుణ్యక్షేత్రాల్లో అమ్మవారికి ప్రత్యేక పూజలతో పాటు అలంకరణలు చేపట్టారు. అమ్మవారిని రోజూ నిష్టగా పలు రూపాల్లో పూజించడంతో పాటు నైవేద్యాలు సమర్పించి ఆరదాధిం చడంతో ఆలయాలకు భక్తులు పోటెత్తారు. తిరుమల బ్రహ్మోత్స వాలతో పాటు, శరన్నవరాత్రులు కూడా మంగళవారంతో ముగియ నున్నాయి. సోమవారం బెజవాడ కనకదుర్గ కనకదుర్గగా దర్శనమి చ్చారు. తిరుమలలో సూర్యప్రభ వాహనంపై మలయప్పస్వామి ఊరే గారు. ఇకపోతే వివిధ ఆలయాల్లో ఈ వారం రోజులు రోజుకో అవతారంలో అమ్మవారు దర్శనమి చ్చారు. జగత్తులన్నింటికీ మూల మైన భగవంతుణ్ని సైతం సృష్టిం చింది భగవతి అయిన ఈ పరాశక్తి యే. ఇంతేకాదు, ప్రతీ అణువణు వులోని ప్రాణశక్తికి, ఆత్మయిక జీవుల్లో నిగూఢంగా ఉండే కుండలినీ శక్తులకూ, పరమాత్మలోని యోగ–మహామా యలకు.. అన్నింటికీ ఆదిమూలమూ ఆమెనే అని ఆధ్యాత్మిక వేత్తలు అం టారు. ఆ మహాశక్తి విశ్వరూపంలో మన దర్శనానికి అందింది అత్య ల్పం. కాబట్టి, ప్రతి ఒక్కరూ అహాన్ని పక్కన పెట్టి శక్తి ఆరాధనకు సంసిద్ధులు కావాలి. శక్తి ఆరాధనను ఏదో ఒక మతానికో, వర్గానికో పరిమితం చేయనవసరం లేదు. విశ్వంలో కనిపించని శక్తులూ ఇంకా శాస్త్రవే త్తల మేధకు, విజ్ఞాన శాస్త్రాలకు అందకుండానూ ఉన్నాయి. అవన్నీ మహావిశ్వంలో భాగమే అయిన ప్పుడు, మానవాళికి సర్వతోముఖా భివృద్ధికి అవన్నీ ఉపయోగపడుతు న్నప్పుడు వాటిని శక్తి రూపంలో ఆరాధించడంలో తప్పు లేదు. అణు వుల నుంచి బ్రహ్మాండాల వరకూ వ్యాపించిన విశ్వరూపిణి, విజయ వినోదిని ఆదిపరాశక్తి. ఒకరు కాదు, ఇద్దరు కాదు.. అమ్మ ల రూపంలో సమస్త మానవాళిని పులకింపజే యడానికి ఆ జగజ్జననియే తరలి వస్తున్న శుభవేళయే దసరా శరన్నవరాత్రులు. ఆశ్వీయుజ మాసం తొలి రోజుల్లో జరిగే ఈ రెండు వేడుకల్లోనూ కోట్లాది మందితో ఆరాధనలు అందుకొనే దైవం ఆమెనే సకల జగముల నేలే జగదాంబ. ప్రతీ ఒక్క మానవ మాత్రునికీ అత్యంత విశిష్ఠమని చెప్పాలి. వర్షఋతువు తర్వాత వచ్చే శరదృతువు అంటేనే



వెన్నెల కాచే చల్లని సమయం. దేవీ నవరాత్రులను కూడా ప్రతీ హైందవ సమాజమూ అత్యంత భక్తి ప్రపత్తులతో జరుపుకుంటుంది. ఎందుకంటే, దుర్గాదేవి , అమ్మల గన్న యమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ అన్నా.. ఎవరో కాదు, ఆ ఆదిపరాశక్తే. నమ్మిన వారికి, దైవిక సిద్ధాంతాన్ని ఆచరించే వారికి ఆమె అనేక రూపాలలో దర్శనమిస్తుంది. ఈ శక్తి కూడా అనేక రూపాల లో కనిపిస్తున్నది. అనంత విశ్వం మహాశక్తిపైనే ఆధారపడి ఉంది. భారతీయ ధర్మశాస్త్రాలు ప్రతీ స్త్రీమూర్తినీ శక్తికి ప్రతీకగా అభివర్ణించాయి. ఆ మాటకొస్తే అవి నారీమణులను పూజ్యనీయుల జాబితాలోకే చేర్చాయి.

# స్వర్ణభారతి ట్రస్ట్ సేవలు అమోఘం

### ఇక్కడ సంస్కృతీ సంప్రదాయాలకు పెద్దపీట
### వెంకయ్యనాయుడు కృషి నిరుపమాన్న స్పీకర్ ఓం బిర్లా
### ఓం బిర్లాను సన్మానించిన వెంకయ్యనాయుడు






నెల్లూరు,అక్టోబర్3): స్వర్ణభారతి ట్రస్ట్ కార్యక్రమాలు ఎంతో బాగున్నాయని, వ్యక్తిత్వ వికాసానికి, దేశ అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నాయని లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా అన్నారు. ఇవి తననెంతో ఆకట్టుకున్నాయని అన్నారు. మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కృషి అభినందనీయమని అన్నారు. స్వర్ణభారతి ట్రస్టులో జరిగినకార్యక్రమంలో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లాను వెంకయ్యనాయుడు ఘనంగా సన్మానించారు. సోమవారం నెల్లూరు, వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్టులో దసరా వేడుకల్లో వెంకయ్య నాయుడు, ఓం బిర్లా పాల్గొన్నారు. ఈ సందర్బంగా వెంకయ్య మాట్లాడుతూ సంపాదించిన దానిలో కొంత భాగం సమాజానికి ఇవ్వడం జీవితంలో భాగం కావాలని, సేవలేని జీవితం వ్యర్థమని అన్నారు. అవినీతి, అక్రమాలపై పోరాటమే విజయదశమి అని, మన పెద్దవారు అందించిన సంస్కృతిని మనమంతా కాపాడుకోవాలని వెంకయ్య నాయుడు సూచించారు. లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా మాట్లాడుతూ...సేవకి మారు పేరు వెంకయ్యనాయుడని, తనలాంటి వేల మందికి ఆయన ఆదర్శమని అన్నారు. స్పీకర్‌గా ఉన్న తనకు ఎన్నో మార్గదర్శకాలు చేశారన్నారు. స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో విద్యా విజ్ఞానం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందని, పిల్లలకు విద్యతో పాటు సంస్కృతి, సంప్రదాయాలను నేర్పిస్తున్నారన్నారు. తల్లిదండ్రుల మధ్య ఉంటే ఎలాంటి భద్రత ఉ ంటుందో.. అది స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో కనిపిస్తోందన్నారు. మహిళలు స్వశక్తితో ఎలా ఎదగాలో స్వర్ణభారత్ ట్రస్ట్ నేర్పిస్తుందని, రైతులు, పేదలు, విద్యార్థుల కొరకు శ్రమిస్తున్న వెంకయ్య నాయుడుని అభినందించాలన్నారు. ప్రధాన మంత్రి ఆత్మ నిబ్బర్ స్వర్ణభారత్ ట్రస్టులో అమలౌతుందని ఓం బిర్లా పేర్కొన్నారు.

# ఏపీకి భారీ వర్ష సూచన..

### వచ్చే నాలుగు రోజులు జాగ్రత్త!



అమరావతి: గత కొద్దిరోజులుగా తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తున్నాయి. తాజాగా.. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతోంది. దీంతో?, ఏపీ నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. అయితే, అల్పపీడనం కారణంగా ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తాకు భారీ వర్ష సూచన ఉన్నట్టు వాతావరణశాఖ అధికారులు తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో మత్స్యకారులు వేటకు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు. తీరం వెంబడి బలమైన గాలులు వీస్తాయని అధికారులు స్పష్టం చేశారు.

# శ్రీవారిని దర్శించుకున్న సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి



తిరుమల : సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ యుయు. లలిత్ ఆదివారం తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. సతీసమేతంగా ఆలయం వద్దకు వచ్చిన జస్టిస్ యుయు. లలిత్‌కు చైర్మన్ వైవి. సుబ్బారెడ్డి, ఈవో ఎవి. ధర్మారెడ్డి సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం రంగనాయకుల మండపంలో చీఫ్ జస్టిస్‌కు వేద పండితులు వేదశీర్వచనం అందించారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి, తీర్థప్రసాదాలు, 2023 టీటీడీ క్యాలెండర్, డైరీలను చైర్మన్ అందజేశారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన హనుమంత వాహన సేవలో సీజేఐ పాల్గొని పల్లకిని మోసారు. అనం రం తిరుచానూరు శ్రీ పద్మావతి అమ్మవారిని దర్శించుకున్నారు. సతీసమేతంగా ఆలయం వద్దకు వచ్చిన జస్టిస్ యుయు. లలిత్‌కు జేఈవో వీరబ్రహ్మం స్వాగతం పలికారు . ఆగమ సలహా దారు శ్రీనివాసాచార్యులు ,అర్చకులు బాబు స్వామి తదితరులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.

# జీవని వృద్ధాశ్రమం ప్రారంభించిన సజ్జల



సిద్ధవటం కడప జిల్లాలోని సిద్ధవటం మండలం నే క నా పురం దగ్గర శనివారం జీవని వృద్ధాశ్రమం సజ్జల రామకృష్ణా రెడ్డి చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు వ్యవస్థాపకులు డాక్టర్ సంజీవమ్మ,, డాక్టర్ మాచిరెడ్డి గొప్ప సంకల్పంతో వృద్ధాశ్రమం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు ప్రతి ఒక్కరూ వృద్ధాశ్రమానికి తోడ్పడాలని నా వంతు సహాయంగా ఐదు లక్షలు జీవని వృద్ధాశ్రమం కు విరాళాలు ప్రకటించారు ఆశ్రమంలో ఉన్న అన్ని గదులను ప్రారంభోత్సవం చేశారు ఆహ్లాదమైన ప్రదేశంలో పెన్నా తీరప్రాంత ఉన్న ఆశ్రమం ఏర్పాటు చేయడం అభినందనీయమని సజ్జల రామకృష్ణారెడ్డి తెలియజేశా రు వృద్ధులకు వృద్ధాప్య దశ లో ప్రతి ఒక్కరూ తోడ్పడాలని ఆయన అన్నారువినతి పత్రాలు స్వీకరించిన ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి మాచుపల్లె – ఖాదర్ బంగ్లా వంతెన నిర్మాణం చేపట్టాలని మాచుపల్లె గ్రామానికి చెందిన వైయస్సార్ పార్టీ నాయకులు మల్లు వెంకటసుబ్బారెడ్డి వినతిపత్రం సమర్పించారురంగనాయకుల స్వామి అభివృద్ధికి సహకరించాలని సిద్ధవటం గ్రామ ప్రజలు రాజేష్ మరికొంతమంది వినతి పత్రం సమర్పించారుసోమశిల ముంపు వాసుల అర్హుల దళిత కుటుంబాలకు చెందిన వారికి ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని సోమశిల బ్యాక్ వాటర్ వల్ల సర్వం కోల్పోయామని ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించాలని మాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు కోటపాటి పెంచలయ్య వినతిపత్రం సమర్పించారు సజ్జల రామకృష్ణారెడ్డి ఘనంగా సత్కరించిన వైయస్సార్ పార్టీ అభిమానులు నాయకులు కార్యకర్తలుసిద్ధవటం మండలం వైయస్సార్ పార్టీ అభిమానులు ఎంపీటీసీలు ప్రభుత్వ సలహా దారుడు సజ్జల రామకృష్ణారెడ్డి కి ఘనంగా గజ మాలలు వేసి శాలువాతో సత్కరించారుఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం అంజాద్ బాషా రాజంపేట శాసనసభ్యులు మేడ వెంకట మల్లికార్జున్ రెడ్డి కడప మేయర్ కె సురేష్ బాబు జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్నాథరెడ్డి సీనియర్ నాయకులు మూర్తి సలహాదారుడు పందు గాయల రత్నాకర్ ( ఎన్ఆర్ఐ ) ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు మండల పరిధిలో ఉన్న వైయస్సార్ పార్టీ సర్పంచులు ఎంపీటీసీలు మాజీ సర్పంచులు అభిమానులు పాల్గొన్నారు

### పాలన వికేంద్రీకరణపై రౌండ్ టేబుల్ సమావేశం.. మేధావులు ఏమన్నారంటే

రాజమండ్రి (తూర్పుగోదావరి): పాలన వికేంద్రీకరణపై రాజమండ్రి ఎంపీ మార్గాని భరత్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం జరుగుతోంది. మంత్రులు బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు, దాడిశెట్టి రాజా, చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ, తానేటి వనిత,ఎమ్మెల్యేలు, మేధావులు, ప్రొఫెసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. రాష్ట్ర పునర్విభజన చట్టం సెక్షన్ 6లో ప్రస్తావించిన అనేక అంశాలు పరిశీలించిన శివరామకృష్ణన్ కమిటీ నివేదికను గౌరవిస్తే బాగుండేదని మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. మేధావులు చెప్పిన అంశాలను పక్కనపెట్టి అమరావతి రాజధానిగా చంద్రబాబు పెట్టారన్నారు. రాజధాని అత్యంత ప్రాధాన్యత అంశం.. అందుకే శ్రీకృష్ణ కమిటీ ఏర్పాటు చేశారన్నారు.

# పాఠశాల విద్యార్థుల వరకు గంజాయి వచ్చిందంటే బాధగా ఉంది: చంద్రబాబు

అమరావతి: పాఠశాల విద్యార్థుల వరకు గంజాయి వచ్చేసిందంటే బాధగా ఉందని తెదేపా అధినేత చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. పరిస్థితి ఎంత ప్రమాదకరంగా ఉ ందో అర్థం చేసుకోవచ్చునని అన్నారు. గంజాయి సరఫరాను అరికట్టేలా రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ వేధింపులకు పోలీసులను వాడడం ఈ ప్రభుత్వానికి అలవాటైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రభుత్వం విద్యార్థుల జీవితాలను పట్టించుకోకుండా గాలికొదిలేయడం క్షమించరాని నేరమని ఆక్షేపించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని చంద్రబాబు అభిప్రాయపడ్డారు.



## మునుగోడు ఉప ఎన్నిక
# షెడ్యూల్ విడుదల..

### పోలింగ్ ఎన్నడంటే..?

హైదరాబాద్ : నల్లగొండ జిల్లా మునుగోడు అసెంబ్లీ నియోకవర్గ ఉప ఎన్నికకు షెడ్యూల్ విడుదలైంది. నవంబర్ 3న ఉప ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌లో తెలిపింది. ఈ నెల 7న ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్నది. అదే రోజు నుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమై.. ఈ నెల 14న నామినేషన్ల స్వీకరణకు గడువు ముగియనున్నది. 15న నామినేషన్లను పరిశీలించనుండగా.. 17వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఇచ్చింది. నవంబర్ 3న ఎన్నికలకు పోలింగ్ జరుగనుండగా.. 6న ఓట్లను లెక్కించనున్నారు. ఇంతకు ముందు ఎమ్మెల్యేగా గెలుపొందిన కోమటిరెడ్డి రాజీనామా చేయడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఇదిలా ఉండగా.. దేశవ్యాప్తంగా ఆరు రాష్ట్రాల్లో ఉప ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఇందులో రాష్ట్రంలో మునుగోడు నియోజకవర్గానికి ఎన్నిక జరుగనున్నది.



# సంపాదకీయం

మంగళవారం 04-10-2022

## అన్నీ రంగాలపై డాలర్ ప్రభావం


డాలర్‌తో పోల్చితే మన కరెన్సీ రూపాయి మారకం విలువ రోజురోజుకీ క్షీణిస్తోంది. తాజాగా 82 రూపాయలకు చేరువైంది. దీనికితోడు ద్రవ్యోల్బణం పెరగటం వల్ల ఈ ప్రభావం దాదాపు అన్ని రంగాలపైన చూపుతోంది. దీంతో సాధారణ ప్రజల నుంచి సంపన్నుల వరకు ఏదైనా ఖర్చు చేయాలంటే ఒకటికి రెండు సార్లు ఆలోచించాల్సించాల్సిన పరిస్థితి నెలకొంది. దిగుమతులు, పర్యటనలు.. ఇలా అన్నీ పెనుభారంగా మారాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ ఏడాది వ్యవధిలో 75 నుంచి 82కు తగ్గింది. ఉన్నత చదువుల నిమిత్తం విదేశాలకు తమ పిల్లలను పంపించిన తల్లిదండ్రుల పరిస్థితులు వర్ణణాతీతంగా మారాయి. కూడబెట్టుకున్న సొమ్ముకు తోడు బ్యాంకుల నుంచి లోన్లు తీసుకొని అమెరికా, ఆస్ట్రేలియా, కెనడా తదితర దేశాలకు పంపారు. ఇప్పుడు డాలర్ విలువ భారీగా పెరగడంతో అక్కడ చెల్లించాల్సిన ఫీజులు మోయలేనంత భారంగా తయారయ్యాయి. ఇండియా నుంచి ఏటా 20 లక్షల మంది ఉన్నత చదువుల కోసం విదేశాలకు ప్రయాణమవుతుంటారు. ఇప్పుడు వీళ్లంతా అధికంగా ఖర్చు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. ఎందుకంటే వాళ్లు జీవనం కోసం ఖర్చు చేసేది, ఫీజులు చెల్లించేది డాలర్లలోనే.ఆ డాలర్లను రూపాయిలతోనే మారకం చేసుకోవాల్సి ఉంటుంది. అమెరికాలో ఎంఎస్ చేయాలంటే 50 నుంచి 60 వేల డాలర్లు ఖర్చవుతోంది. ఏడాది వ్యవధిలో డాలర్ విలువ రూ.7 పెరగడం వల్ల ఒక్కో విద్యార్థిపై రూ.4 నుంచి రూ.5 లక్షల భారం పడుతోంది. కొత్తగా అమెరికా వెళ్దామనుకునేవాళు ఖర్చు భారీగా పెరుగుతుండటంతో తమ అడ్మిషన్లను వాయిదా వేసుకునే పరిస్థితి వచ్చింది. విదేశీ ప్రయాణాల చార్జీలు కూడా భారీగా పెరిగిపోయాయి. డాలరుతో పోలిస్తే రూపాయి మారకం విలువ మరింత దిగజారింది. శుక్రవారం తొలి సెషన్‌లో రూ.81 మార్క్‌ను కూడా దాటేసి సరికొత్త జీవనకాల కనిష్ఠాన్ని నమోదు చేసింది.అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్ల పెంపు ఖాయమని తేలడంతో బుధవారం నుంచి డాలర్ బలపడుతూ వస్తోంది. వడ్డీరేట్లను 75 బేసిస్ పాయింట్లు పెంచుతున్నామని.. భవిష్యత్తులో మరిన్ని పెంపులు తప్పవని ఫెడ్ ప్రకటించడంతో రూపాయికి డిమాండ్ పూర్తిగా పడిపోయింది. రూపాయి పతనం ప్రారంభమైంది. దీంతో భారతీయ రిజర్వ్ బ్యాంక్ జోక్యం చేసుకొని రూపాయికి మద్దతుగా నిలుస్తుందని మదుపర్లు భావించారు. కానీ, ఆ దిశగా ఆర్‌బీఐ నుంచి ఎలాంటి సంకేతాలు రాలేదు. దీంతో రూపాయి పతనం అంతకంతకూ దిగజారుతూ వస్తోంది. 2022లో రూపాయి ఇప్పటి వరకు 8.5 శాతం నష్టపోయింది. అదే సమయంలో యూఎస్ డాలర్ సూచీ 16 శాతం బలపడి గురువారానికి 111.41కి చేరింది. ప్రభుత్వ బాండ్లు సైతం బుధవారం నుంచి నష్టాల్ని చవిచూస్తున్నాయి. పదేళ్ల బెంచ్‌మార్క్ బాండ్ రాబడి ఏడు బేసిన్ పాయింట్లు పెరిగి 7.38 శాతం వద్ద ట్రేడవుతోంది.అమెరికాట్రెజరీబాండ్లరాబడులు పెరగడ మే దీనికి కారణం.రూపాయి భారీగా పతనమవడం నుంచి ప్రారంభమైంది. అంతకుముందు వర్ధమాన దేశాల కరెన్సీలతో పోలిస్తే మన రూపాయే బలంగా ఉంది. విదేశీ పెట్టుబడులు తిరిగి భారత్‌కు రావడం, అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు దిగిరావడం, ఆర్‌బీఐ జోక్యం.. రూపాయికి దన్నుగా నిలిచాయి. దీంతో డాలర్‌తో పోలిస్తే ఇతర దేశాల కరెన్సీల కంటే రూపాయి మారకం విలువే బలంగా కనిపించింది. కానీ, నిన్నటి నుంచి మాత్రం ఇతర దేశాల కరెన్సీ కంటే మన రూపాయే దారుణమైన పతనాన్ని చూస్తోంది.గతేడాదిఅమెరికాకుఒక వైపుప్రయాణానికి ఎయిర్ లైన్ చార్జీ రూ.50 వేల వరకు ఉంటే అదిప్పుడు రూ.లక్ష అయింది. రూపాయి విలువ మరింత పడిపోతు ందని అంటున్నారు. దీంతో భారతీయ విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు

# కర్రల సమరానికి దేవరగట్టు సిద్ధం

కర్నూలు, అక్టోబరు 3, కర్రల సమరానికి దేవరగట్టు సిద్ధమైంది. విజయదశమి రోజు అర్ధరాత్రి జరిగే కర్రల సమరానికి సర్వం సిద్ధమైంది. దీనిని బన్నీ ఉత్సవం అని కర్రల సంప్రదాయమని స్థానికులు పిలుచుకుంటారు. కాకపోతే ప్రతి ఏటా వందల మంది తలలు పగిలి రక్తం కారణం కారుతున్న.. నేటికీ ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తూనే ఉండడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుంది. దసరా అంటే నవరాత్రి ఉత్సవాలు మాత్రమే కాదు.. దేవరగట్టులో జరిగే కర్రల సమయం కూడా ప్రసిద్ధిచెందిింది. కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం పరిధిలోని హోలగొంద మండలం దేవరగట్టు అడవుల్లో కొండపై వెలసిన మాల మల్లేశ్వర స్వామి ఉత్సవాలు చాలా హైలైట్ గా ఉంటాయి.త్రేతాయుగంలో సముద్ర మట్టనికి సుమారు 2000 వేల అడుగులు ఎత్తున ఉన్న దేవరగట్టు దట్టమైన అటవీప్రాంతంలో మునీశ్వర్లు లోకకల్యాణం కోసం గొప్ప తపస్సు చేయాలని నిచ్చాయించుకొన్నారు. అందులో భాగంగానే ప్రతి రోజు వారు కొండ గుహల్లో తపస్సు చేసేవారు. మునుల తప్పసు కు అక్కడే కొండల్లో ఉన్న మునికాసురుడు,, మల్లాసురుడు అనే రాక్షసులు వారి తపస్సుకు భంగము కలిగిస్తూ వచ్చారు. మునులు .. మేము ఇక్కడ లోక కళ్యాణం కోసం తపస్సు చేస్తుంటే ఇద్దరు రాక్షసులు తప్పసు కు భంగం కలిగిస్తున్నారని పార్వతి పరమేశ్వరుడు ను వేడుకొన్నారు. వారు ఇద్దరు దేవరగట్టు కు చేరుకొని కూర్మ అవతరం లో కొండ గుహలో స్వయంభువుగా వెలసి రాక్షసుల నీడను గమనిస్తూ దేవరగట్టు వచ్చినట్లు చరిత్ర ఉంది. ఈ పార్వతీ పరమేశ్వరులే మాలవి మల్లేశ్వరులు అని మాల మల్లేశ్వర స్వామి అని పిలువబడుతోంది. దేవరగట్టు పైకి వచ్చిన తర్వాత వేలాదిమంది జనంతో రాక్షస సంహారానికి మల్లేశ్వర స్వామి వెళతారు. సంహారానికి ముందు మీకు చివరి కోరిక ఏంటి అని రాక్షసులను అడుగుతారు. తమకు నరబలి కావాలని రాక్షసులు కోరుతారు. అలా కుదరదని చెప్పి ఐదు చుక్కల రక్తం గురవయ్య ఇచ్చిన తర్వాత రాక్షస సంహారం జరుగుతుంది. ఆ ఐదు చుక్కల రక్తమే ప్రతిసారి కర్రల ఉత్సవంలో రక్తం చిందడం అనవాయతీ అని స్థానికులు చెబుతున్నారు. ఇక అప్పటినుంచి ప్రతి విజయదశమి రోజు మాల మల్లేశ్వర స్వామి కళ్యాణం అనంతరం ఈ కర్రల సంప్రదాయం జరుగుతుందిదేవరగట్టు చుట్టూ దాదాపు 50 గ్రాములు ఉన్నాయి. అందులో నేరనికి, నెరనికి తండా, కొత్తపేట గ్రామస్తులు ప్రత్యేకత చాటుకుంటారు ఉత్సవాలకు ముందు వచ్చే అమావాస్య నుంచి దీక్ష చేపట్టి కంకణ ధారణ మొదలు బన్నీ ఉత్సవాలు ముగిసేంతవరకు చాలా నిష్టతో ఉంటారు. కొండపై నుంచి విగ్రహాలు తిరిగి నెరనికి గ్రామానికి చేరేవరకు కట్టుబాట్లు పాటిస్తారు. 12 రోజులపాటు కనీసం కాళ్లకు చెప్పులు వేసుకోకుండా మద్యం మాంసం ముట్టకుండా పూర్తిగా బ్రహ్మచర్యం పాటిస్తారు. అయితే కొందరు ఇతర గ్రామాల నుంచి వచ్చినవారు మద్యం సేవించి కర్రల సంప్రదాయంలో పాల్గొనడంతో కొన్ని అనుకోని సంఘటనలు జరుగుతున్నాయని ఉత్సవానికి మచ్చ తెచ్చేలా ఉన్నాయని అంటున్నారు యువత.భద్రతా చర్యలు:బన్నీ ఉత్సవాన్ని ప్రశాంతంగా సాంప్రదాయబద్ధంగా శాంతియుతంగా నిర్వహించేందుకు నిర్వాహకులు పడుతున్న కష్టాలు అన్ని ఇన్ని కావు. ఉత్సవానికి వారం రోజుల ముందు నుంచే నాటు సారా తయారీ కేంద్రాలను ధ్వంసం చేయడం బైండోవర్ కేసులు నమోదు చేయడం జరుగుతూనే ఉంది. అయినప్పటికీ ఉత్సవం జరిగే కొద్దిసేపటికి ముందే మద్యం సేవించి వస్తున్నారని అలాంటి సంప్రదాయం మానిపించేందుకు తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నామని నిర్వాహకులు అంటున్నారుప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా దేవరగట్టు కర్రల సంబరానికి వందలాది మంది పోలీసులు బందోబస్తుగా ఉంటున్నారు. కనీసం రెండు వేల మందికి పైగానే బందోబస్తు ఏర్పాటు చేశారు. అడుగడుగునా సీసీ కెమెరాలు డ్రోన్ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నారు ఫ్లడ్లైట్లు ఏర్పాటు చేశారు. కొన్నిసార్లు వెలుగుతున్న దివిటీలు చూసేందుకు వచ్చే వారిపై పడిన సందర్భాలు ఉన్నాయి. కర్రల చివరన ఇనుప చూవలు ధరించడంతో తలకు తగిలినప్పుడు తీవ్ర గాయాలు అవుతున్నాయి అలాంటివి ధరించకుండా పోలీసులు ఎంత ప్రయత్నించినా ఆగడం లేదు. కర్రల సంబరం ప్రశాంతంగా నిర్వహించేందుకు సాక్షాత్తు జిల్లా కలెక్టర్ ఎస్పీ స్వయంగా దేవరగట్టు వెళ్లి అన్ని శాఖల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు వీలు లేదని కలెక్టర్ కోటేశ్వరరావు ఎస్పీ సిద్ధార్థ కౌశల్ అంటున్నారు. శాంతి భద్రతలతో పాటు శానిటేషన్ పార్కింగ్ విద్యుత్ తాగునీరు వైద్యం తదితర సౌకర్యాలని అందుబాటులో ఉంచుతున్నట్లు చెబుతున్నారు జిల్లా కలెక్టర్ కోటేశ్వరరావు ఎస్పీ సిద్ధార్థ కౌశల్.

ప్రతి ఏడాది రక్తపాతం: దేవరగట్టులో బన్నీ ఉత్సవముగా కర్రల సమరంగా పిలువబడే సంప్రదాయం అనేక విమర్శలకు కూడా దారితీసింది. రాక్షస క్రీడలాగా పాత కక్షల ముసుగులో దాడికి పాల్పడుతున్నట్లుగా కొందరు విమర్శిస్తున్నారు. ప్రతిసారి కనీసం వంద మందికి తగ్గకుండా తలను తగులుతున్నాయి. ఈ కర్రల సమరం పై మానవ హక్కుల సంఘాలు కూడా భగ్గుమంటున్నాయిఇంట్లో చెప్పకుండా 14 ఏళ్ల మహేష్ అనే బాలుడు కర్రల సంబరాన్ని చూసేందుకు వచ్చాడు. 2011లో కర్రల సమరంలో కిందపడి తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయాడు. తల్లిదండ్రులకు ఒక్కడే సంతానం ఉన్న ఒక్క కొడుకు కర్రల సమరంలో మృత్యువాత పడటంతో ఇప్పటికీ దసరా పండుగకు ఆ కుటుంబం దూరంగా ఉంటుంది. మాట్లాడించేందుకు ప్రయత్నిస్తే కన్నీటి పర్యంతం అవుతుంది ఆ కుటుంబం. ఏమి విమర్శ చేసినా ఉత్సవాలపై ప్రభావం చూపుతుందనే భయం భక్తితో ఏమీ మాట్లాడలేకపోతున్నారు.ఈ ఏడాది అయినా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా శాంతియుతంగా వ్యక్తిగత కక్షలకు తావు లేకుండా బన్నీ ఉత్సవం జరగాలని అందరూ కోరుకుంటున్నారు.

# ఆహ్లాదాన్ని పంచుతున్న ఆంధ్రా ఊటీ



విశాఖపట్టణం, అక్టోబరు 3, ఆంధ్రా ఊటి అరకులోయలో మంచు ముసుగు ఆహ్లాదాన్ని పంచుతోంది. అరకు తో పాటు అల్లూరు జిల్లాలోని పర్యాటక ప్రాంతాలు దట్టంగా పొగ మంచు కమ్ముకుని పులకిస్తున్నాయి. వంజంగి మేఘాలకొండ భూతల స్వర్గాన్ని తలపిస్తోంది. పర్యాటకులను తమ వైపు రారామ్మని పిలుస్తున్నాయి. అసలే దసరా సెలవులు.. ఆపై ప్రకృతి అందాలతో భూతల స్వర్గాన్ని తలపించే అల్లూరు జిల్లా పర్యాటక ప్రాంతాలను చూసేందుకు టూరిస్టులు క్యూ కడుతున్నారు. సెల్ఫీల్లో ప్రకృతి సహజ అందాలను బంధిస్తూ.. నేచర్ ను ఎంజాయ్ చేస్తూ వీకెండ్ ను గడుపుతున్నారు.రెండు తెలుగు రాష్ట్రాల్లో భూతల స్వర్గంగా భావించే ఆంధ్ర ఊటి అరకులోయ.. ఇప్పుడు సందర్శకులతో కిటకిటలాడుతోంది. మేఘాలకు తోడు చినుకులు పలకరిస్తుండడం.. గిరులపై పొగ మంచు దట్టంగా కమ్ముకోవడం.. ఎత్తయిన కొండల మధ్యాహ్నం నుంచి జాలవారే జలపాతాలు మరింత సోయగాన్ని పంచుకుంటున్నాయి. కూల్ క్లైమేట్ లో మన్యంలోని పర్యాటక ప్రదేశాలు మరింత సుందరంగా మారాయి. కొండలు, ఘాట్ రోడ్ పై పొగమంచు తో ప్రకృతి అందాలు మరింత సుందరంగా మారాయి. మారిన వాతావరణాన్ని ఆస్వాదిస్తూ.. కెమెరాలో బంధిస్తున్నారు సందర్శకులు.శీతాకాలంలో ఉండే వాతావరణం ఇప్పుడు ముందే అరకులో దర్శనమిస్తుండడంతో ఎంజాయ్ చేస్తున్నారు పర్యాటకులు. అరకులోయ సందర్శిత ప్రాంతాలు పర్యాటకులతో కళకళలాడు తున్నాయి. పొగమంచుతో పాటు చల్లనిగాలులు తోడవడంతో ఈ వాతావరణాన్ని పర్యాటకులు ఎంతో ఆస్వాదిస్తున్నారు. అసలే దసరా సెలవు దినాలు కావడం.. కూల్ క్లైమేట్ ఆహ్వానిస్తున్నాడంతో.. ఆస్వాదించకుండా ఉంటారా..? అందుకే క్యూ కడుతున్నారు సందర్శకులు.ఎండాకాలంలో మలయమారుతంలా వీసే చల్లటి గాలులు పర్యాటకులను సేదరిస్తే,.. వర్షాకాలంలో ఎటు చూసినా కొండలపై జలపాతాల హోయలు కనువిందు చేస్తూ ఉంటాయి. శీతాకాలంలో మంచు అందాలు అరకులోయకు మరింత వన్నె చేకూరుస్తాయి. ఇలా చెప్పుకుంటూ పోతే ఏడాది పొడవునా ప్రకృతి అందాలు అరకులోయ మరింత ఇనుమడింప చేస్తూ పర్యాటకులకు స్వర్గధామంగా మారింది. ఒక్కటేమిటి జలజల పారే జలపాతాలు, మంచు సోయగాలు, ఎత్తైన కొండలు, పచ్చని తివాచీలా పరుచుకున్న తోటలు, అత్యద్భుతమైన బొర్రాగుహలు. ఒకటేమిటి ఇలా చెప్పుకుంటూ పోతే అరకులో అందాలకు కొదవేలేదు.చాపరాయి జలవిహారి, పద్మాపురం ఉద్యానవనకేంద్రం పర్యాటకుల సందర్శన కోసం ఎల్లప్పుడూ ఎదురు చూస్తూ ఉంటాయి. గిరిజన సంస్కృతి సంప్రదాయం ప్రతిబింబించేలా మ్యూజియం నువ్వు చూసి కేరింతల కొడుతున్నారు జనం. ఎత్తైన చెట్లతో అంజోడ పార్కు వెడ్డింగ్ షూట్లకు అలవాలంగా మారింది. దీనికి తోడు వంజంగి మేఘాలకొండ.. అక్కడ కొండల మధ్యన పాలసముద్రంలో ఉండే మేఘాలు పర్యాటకులను కట్టిపడేస్తున్నాయి. అటు పాడేరు మన్యంలోనూ.. జలపాతాలు సందర్శకులను ఆకర్షిస్తున్నాయి.వందలాది గా వాహనాలు పర్యాటక ప్రాంతాలకు తరలి వస్తుండడంతో ఘాట్రోడ్లో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అవుతుంది. టూరిస్ట్ లు అధికంగా రావడంతో అద్దె గదులకు బాగా డిమాండ్ ఏర్పడింది. రూములు దొరక్క పోయిన ఖాళీ ప్రదేశాల్లో పర్యాటకులు చిన్న చిన్న గుడారాలు వేసుకుని ఎంజాయ్ చేస్తున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు అద్దె గదులు, హోటళ్లు పూర్తిగా నిండి పోయాయి.ఈమధ్య కాలంలో అరకులోయకు ఇంత భారీ స్థాయిలో పర్యాటకులు సందర్శనకు రావడం ఇదేనాని స్థానికులు చెబుతున్నారు. ఏదేమైనా కోవిడ్ నేపథ్యంలో గత మూడేళ్లుగా అరకు పర్యాటకులు ముఖం చాటేసారు. ఎప్పుడు మళ్లీ పరిస్థితులు చక్కబడడం.. వాతావరణం కూడా అనుకూలంగా మారడం.. ఆపై దసరా సెలవులు తోడవడంతో.. ఇబ్బందులు ఎదురైనా పర్యాటకులు అరకులోయ, అల్లూరి మన్యం ప్రకృతి అందాలు విక్షించేందుకు వస్తూనే ఉన్నారు.

# ఆంధ్రలో తెలంగాణ నేతలు

విజయవాడ, అక్టోబరు 3,రాజకీయాల్లో ప్రత్యర్థి పార్టీల మధ్య రాజకీయ యుద్ధం కామన్‌గా జరుగుతుంది..ఏ పార్టీకి ఆ పార్టీ పైచేయి సాధించాలని రాజకీయం చేస్తాయి. అయితే ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకోవడం సర్వసాధారణం. కానీ ఈ విమర్శలని ప్రజలు ఎంతవరకు నమ్ముతారో చెప్పలేం. అలా కాకుండా వేరే పార్టీల వారు..న్యూట్రల్ ముసుగులో రాజకీయం చేసేవారు ఒక పార్టీ గురించి విమర్శలు చేస్తే..అది ప్రజలకు ఎక్కువగానే రీచ్ అవుతుంది.గత ఎన్నికల్లో ఈ ఫార్ములాని వైసీపీ బాగా వర్కౌట్ చేసింది. న్యూట్రల్ ముసుగులో కొందరు రాజకీయ మేధావులు..టీడీపీని గట్టిగా టార్గెట్ చేసి విమర్శలు చేశారు. అలాగే పక్కనే ఉన్న తెలంగాణలోని టీఆర్ఎస్ నాయకులు సైతం పరోక్షంగా వైసీపీకి సహకరిస్తూ..టీడీపీని నెగిటివ్ చేసుకుంటూ వచ్చారు. ఈ పరిణామాలు టీడీపీకి బాగానే మైనస్ అయ్యాయి. మొత్తానికి అన్నీ నెగిటివ్‌లు కలిసి టీడీపీకి పెద్ద నెగిటివ్ అయ్యి..ఆ ఎన్నికల్లో ఘోరంగా ఓడిపోయింది.అయితే ఇప్పుడు అదే ఫార్ములా ఏపీ రాజకీయాల్లో నడుస్తున్నట్లు కనిపిస్తోంది. కాకపోతే ఈ సారి టీడీపీకి మద్ధతుగా వైసీపీకి యాంటీగా రాజకీయం నడుస్తోంది. ఏపీకి సంబంధించిన కొన్ని అంశాలపై తెలంగాణ నేతలు స్పందిస్తున్నారు. తెలంగాణలో అధికారంలో ఉన్న టీఆర్ఎస్?కొన్ని సమస్యల విషయంలో వైసీపీని టార్గెట్ చేసి విమర్శిస్తుంది. అలాగే ఏపీతో పోల్చి తెలంగాణలో రోడ్లు, కరెంట్, అభివృద్ధి ఇంకా ఇతర అంశాల్లో అద్భుతంగా నడుస్తున్నాయని చెబుతున్నారు. ఇది ఖచ్చితంగా వైసీపీకి మైనస్ అవుతుంది.ఇక ఆ మధ్య భువనేశ్వరిపై కొందరు వైసీపీ నేతలు దారుణంగా మాట్లాడారు. దీనిపై కొందరు తెలంగాణ నేతలు వైసీపీపై విరుచుకుపడ్డారు. ఇప్పుడు ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పుని కూడా తప్పుబడుతున్నారు. ఈ పరిణామాలు చాలావరకు వైసీపీకి యాంటీగానే నడుస్తున్నాయి. మరి ఇవి ఎంతవరకు వైసీపీకి డ్యామేజ్ చేస్తాయో చూడాలి.

# 15వ తేదీనుంచి ఎమ్మెల్యేలపై నిఘా

విజయవాడ, అక్టోబరు 3, వైసీపీ అధినేత ఎంతకు తెగించేశారు?! వచ్చే ఎన్నికల్లో అడ్డదారులు తొక్కైనా సరే.. అధికారాన్ని నిలబెట్టుకోవడమే టార్గెట్‌గా రకరకాల ఫీట్లు చేస్తున్నారు. తన పార్టీ ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధుల జాతకాలను లైవ్ లో చూసే కార్యక్రమానికి తెర లేపారని సమాచారం. అక్టోబర్ 15వ తేదీ నుంచే ఒక్కో వైసీపీ ఎమ్మెల్యే, మంత్రి జాతకాల లెక్క తేల్చే పనికి రెడీ అవుతున్నారు. దీంట్లో భాగంగానే అక్టోబర్ 15 నుంచి ప్రతి ఎమ్మెల్యే వెంట ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ నిర్వహణలోని ఐప్యాక్ ప్రతినిధిని పంపబోతున్నట్లు ప్రకటించారు. అలా ఎమ్మెల్యే/మంత్రి వెంట వెళ్లే ఐప్యాక్ ప్రతినిధి వారి పని తీరును అత్యంత సమీపం నుంచి పరిశీలించి ఎప్పటికప్పుడు నివేదికలు ఇస్తారు. అంటే.. ఎమ్మెల్యేలపై జగన్ లైవ్ లో నిఘా పెడుతున్నారని అర్థం.వైసీపీ ఎమ్మెల్యేల వెంట 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో వచ్చే ఐప్యాక్ ప్రతినిధులు చేసే పని ఎలా ఉంటుందంటే.. రోజువారీ నివేదికలు ఇస్తారు. తాను అనుసరిస్తున్న ఎమ్మెల్యే పనితీరు నియోజకవర్గంలో ఎలా ఉంది? ప్రజల దగ్గరకు ఆ ఎమ్మెల్యే నిజంగా వెళ్తున్నారా? లేక కాకమ్మ కబుర్లు చెబుతున్నారా? ఒకవేళ గడప గడపకు వెళ్తే నియోజకవర్గం ప్రజలు ఆ ఎమ్మెల్యేను ఎలా రిసీవ్ చేసుకుంటున్నారు? ఎమ్మెల్యేలు క్రమం తప్పకుండా గ్రామ, వార్డు సచివాలయాలను సందర్శిస్తున్నారా? లేదా? ఇలా ప్రతి విషయాన్ని ఐప్యాక్ ప్రతినిధి గమనిస్తారు. ఎలా ఆ ఎమ్మెల్యే రోజువారీ కార్యక్రమాలపై ఐప్యాక్ ప్రతినిధి ఒక నివేదిక తయారుచేసి తమ ప్రధాన కార్యాలయానికి పంపిస్తారు.అలా ఐప్యాక్ ప్రతినిధి పంపించిన రోజువారీ నివేదికలను ప్రధాన కార్యాలయంలో విశ్లేషించి, వాటి ఆధారంగా ఎమ్మెల్యేల పనితీరుపై వారానికి ఒకసారి నివేదిక రూపొందించి వైసీపీ చీఫ్ జగన్ కు అందజేస్తారని సమాచారం. ఇలా ఏపీలోని అన్ని నియోజకవర్గాల నుంచి కూడా జగన్ కు ఐప్యాక్ నుంచి నివేదికలు వస్తాయి. వాటి ఆధారంగా తమ తమ నియోజకవర్గంలో ఆయా ఎమ్మెల్యేలు ఎలా పనిచేస్తున్నారు? ఎవరు వెనకబడుతున్నారు? ఎవరు సమర్థంగా పనిచేస్తున్నారు? లాంటి విషయాలపై జగన్ రిపోర్టులు తెప్పించుకుంటారని సమాచారం.ఇప్పటికే జగన్ ఎమ్మెల్యేలు, ప్రాంతీయ సమన్వయకర్తలు, పార్టీ బాధ్యులతో నిర్వహించిన వర్క్ షాపులో పలువురి పనితీరు బాగోలేదని ఆగ్రహం వ్యక్తం చేయడమే కాకుండా, నేరుగా కొందరి పేర్లు వెల్లడించడం సంచలనంగా మారింది. ఇప్పుడు లైవ్ లో తమ మీద నిఘా పెట్టడంతో వచ్చే ఎన్నికల్లో తమకు టికెట్లు వచ్చే పరిస్థితి ఉండదనే ఆందోళన ఆయా ఎమ్మెల్యేల్లో పెరిగిపోతోందంటున్నారు. మరి కొందరు ఎమ్మెల్యేలు తమకు బదులుగా తమ వారసులను బరిలో దింపుతామన్నా జగన్ ససేమిరా అన్నారని, ఈ సారి కూడా వారే పోటీ చేయాలని కరాఖండిగా చెప్పేసిన సంగతి విదితమే జగన్ కు తమ పార్టీ ఎమ్మెల్యేలు, కో ఆర్డినేటర్లు, పార్టీ బాధ్యులపై పార్టీ వర్గాలు, ఇంటెలిజెన్స్ నుంచి నివేదికలు తీసుకుంటూ వచ్చారు. అయితే.. అక్టోబర్ 15 నుంచి ఐప్యాక్ ప్రతినిధిని అటాచ్ చేస్తానని జగన్ స్వయంగా చెప్పడంతో వచ్చేలో ప్రభుత్వ వైఫల్యాల ప్రభావం తనమీద పడకుండా ఎమ్మెల్యేలను, మంత్రులను బలిపశువులను చేయాలని నిర్ణయించుకున్నారన్నది స్పష్టమౌతోందని ఎమ్మెల్యలు అంతర్గత సంభాషణల్లో చెప్పుకుంటున్నారు, పార్టీ నేతల పనితీరు ఆధారంగానే వచ్చే ఎన్నికల్లో టికెట్లు కేటాయిస్తానని జగన్ ఇప్పటికే పలుమార్లు ప్రకటించిన విషయం గమనార్హం. అయినప్పటికీ కొందరు ఎమ్మెల్యేలు తన ఆదేశాలను లైట్ తీసుకుని, గడప గడపకు కార్యక్రమం పట్ల నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నట్లు జగన్ దృష్టికి రావడంతో వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేయడం కోసమే వర్క్ షాపు అంటూ సమావేశ పరిచారనిఅంటున్నారు. గతంలో 75 మంది ఎమ్మెల్యేలు, కొందరు మంత్రుల పనితీరు బాగోలేదని, వారు తమ తీరు మెరుగుపర్చుకోడానికి ఆరు నెలలు సమయం ఇచ్చారు.అయినా..కొందరు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుండడంతో జగన్ మరో అడుగు ముందుకేసి.. ఏకంగా ఐప్యాక్ ప్రతినిధులతో లైవ్ లో నిఘా పెడుతున్నారని విశ్లేషకులు చెబుతున్నారు. చూడాలి మరి జగన్ ఇన్ని చేసినా ఆయా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు తమ పనితీరు మెరుగుపరుచుకుంటారో? లేక.. ఏమైతే అదే అవుతుందని తెగించి భీష్మిస్తారో? ఇప్పటికే జగన్ తీరుతో విసిగిపోయిన పలువురు ఎమ్మెల్యేలు ఆయన ఏంచేసుకుంటారో చేసుకోనిద్దాం అంటూ జగన్ ను, ఆయన ఆదేశాలను, ఆగ్రహాన్ని లైట్ తీసుకుంటున్నట్లు పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

# చింతకాయల అయ్యన్నకు ప్రశ్నలే ప్రశ్నలు

విశాఖపట్టణం, అక్టోబరు 3, సాయింత్రం చీకటిపడేవేళ ఇంటిముందు పోలీస్ జీప్ ఆగింది...నలుగురు పోలీసులు ఇంట్లోకి వెళ్లి ఫలానా వ్యక్తి ఎక్కడ అని ఆ ఇంటావిడని ప్రశ్నిస్తారు. వారి పిల్లల్ని బెదిరిస్తారు.. మీ నాన్న ఎక్కడ్రా.. అని... ఇది ఓ సినిమా సీన్. సరిగ్గా ఇలానే జరిగింది ఉత్తరాంధ్ర నర్సీపట్నంలో. తెలుగుదేశం సీనియర్ నేత చింతకాయల అయ్యన్నపాత్రుడి కుమారుడు చింతకాయల విజయ్ ఇంటికి వెళ్లి, ఆయన లేకపో వడంతో ఆయన ఎక్కడికి వెళ్లారు, ఎప్పుడు వస్తారని ఆయన పిల్లల్ని పోలీసులు ప్రశ్నించారు. చింతకాయల విజయ్‌ని విచారణకు రమ్మని ఏపీ సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. ఏ కారణం చేత నో ఆయన సైబర్ క్రైమ్ బ్రాంచ్‌కి వెళ్లినట్టు లేదు. కానీ పోలీసులు మాత్రం చాలా దురుసుగానే వ్యవహరిం చారని ఆరోపణలు వినవస్తున్నాయి. ఇంట్లో లేని వ్యక్తి గురించి ఇంట్లో ఉన్నపెద్దవారిని ప్రశ్నించాలి. వారు సరిగా సమాధానం ఇవ్వలేదని భావిస్తే, ఆ వ్యక్తిని వచ్చి కలవమని హెచ్చరించి వెళ్లాలి. కానీ ఇందుకు భిన్నంగా వ్యవహరించారు క్రైమ్ బ్రాంచ్ పోలీసులు. పిల్లల్ని బెదిరించి వెళ్లడం ఏమిటి అని తెలుగు దేశం విరుచుకుపడుతోంది.జగన్ రెడ్డి ప్రభుత్వం బీసీ నేత అయ్యన్నపాత్రుడు కుటుంబపై మొదటి నుంచి కక్షపూరితంగా వ్యవహరి స్తోంది. గతంలో నర్సీపట్నంలో అయ్యన్న ఇంటిపై ఇలాగే దాడిచేశారు. రాష్ట్రంలో రోజుకో సీఐడీ కేసు, వారానికో అరెస్టు తప్ప ఈ ప్రభుత్వం ప్రజలకు మరేమీ చెయ్యడం లేదన్నది స్పష్టమవుతోంది.అయితే ఇదంతా అధికార పక్షం పనిగట్టుకుని కక్షసాధింపు చర్యగా చేయనిస్తోందన్న ప్రచారం బాగా ఉంది. ఇప్పటికే పాలనాపరంగా, ప్రజాభిమానం దృష్ట్యా ప్రతిష్ట కోల్పోయిన జగన్ సర్కార్ ఇలాటి వాటికీ వెనుకాడదన్న అభిప్రాయాలే వ్యక్తమవుతున్నాయి. విపక్షాన్ని వీలయినపుడల్లా వేధించడానికి, ఇరకాటం లో పడేయడానికే జగన్ సర్కార్ పూనుకుంది. మాజీమంత్రి అయ్యన్నపాత్రుడి తనయుడు, టీడీపీ యువనేత చింతకాయల విజయ్ ఇంట్లోకి పోలీసు లు దోపిడీదొంగల్లా చొరబడడాన్ని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఖండించారు. విజయ్ ఇంట్లో చిన్న పిల్లలను, పనివాళ్లను భయ భ్రాంతులకు గురిచేసేలా సీఐడీ పోలీసులు వ్యవహరించిన తీరు దారుణమన్నారు. ఐదేళ్ల వయసున్న పసిపిల్లను పోలీసులతో భయపెట్టే నీచమైన స్థితికి జగన్ రెడ్డి దిగజారాడని చంద్రబాబు విమర్శించారు. నోటీసులు ఇచ్చేందుకు వచ్చిన సీఐడీ పోలీసులు డ్రైవర్ పై దాడి చేయ డం ఎందుకని ప్రశ్నించారు. జగన్ రెడ్డి కేసులు, విచారణల పేరుతో ప్రతిపక్ష నేతలపైకి పోలీసులను రౌడీల్లా ఉసిగొల్పుతున్నాడని మండిపడ్డారు. ప్రభుత్వానికి దమ్ము, ధైర్యం ఉంటే ప్రతిపక్షానికి ప్రజాస్వామ్య పద్ధతిలో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సీఐడీ విభాగాన్ని అడ్డంపెట్టుకుని వేధింపులతో పాలన సాగించడం సిగ్గుచేటని చంద్రబాబు పేర్కొన్నారు.

## రోజు రోజుకు పెరుగుతున్న మద్య విక్రయాలు



ఒంగోలు, అక్టోబరు 3, దశల వారీగా సంపూర్ణ మద్యపాన నిషేధం.. జగన్ వాగ్దానాలలో అతి ముఖ్యమైనది. అయితే వాగ్దానాలను నెరవేర్చి తీరాలన్న నియమమేమీ ఏపీ సీఎంకు లేదు. అందుకే అధికారానికి ముందో మాట.. తరువాత మరో మాట అన్నది ఈ మూడేళ్ల పాలనలో అందరికీ ప్రస్ఫేటంగా తెలిసేలాగే ఆయన వ్యవహార శైలి ఉంది. సంపూర్ణ మద్య నిషేధం విషయం కూడా అంతే. ఈ విషయంపై ఆయన నోరు మెదపకపోయినా.. ఆయన చేష్టలు మాత్రం మద్యం ఆదాయంతో పబ్బం గడిపేసుకోవాలన్న చందంగానే ఉంది. పైగా ఆయన పార్టీ నేతలు, కేబినెట్ సహచరులూ కూడా అవకాశం దొరికిప్పుడల్లా మద్య నిషేధం మా మేనిఫెస్టోలో ఎక్కడుందో చెప్పండి అంటూ ప్రశ్నలు సంధిస్తున్నారు. సరే అది పక్కన పెడితే వైసీపీ అధినేత, ఏపీ సీఎం జగన్ స్టైలే వేరు.. ఎవరేమనుకున్న ఆయన పెద్దగా పట్టించుకోరు.అందుకే సంపూర్ణ నిషేధం మాటే ఎత్తకుండా మద్యం పాలసీని మరో ఏడాది పాటు యథాతథంగా కొనసాగిస్తూ జగన్ ప్రభుత్వం ఉత్తర్వ్యులు జారీ చేసింది. అబ్కారీ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్ బార్గవ్ జారీ చేసిన ఉత్వర్వులలో ప్రస్తుతం రాష్ట్రంలో అమలు అవుతున్న మద్యం విధానమే మరో ఏడాది మాటు అంటే 2023 సెప్టెంబర్ 30దాకా కొనసాగుతుంది. రాష్ట్రంలో తాము అధికారంలోకి వస్తే దశల వారీగా సంపూర్ణ మద్య నిషేధం అమలు చేస్తామని 2019 ఎన్నికలకు ముందు జగన్ హామీ ఇచ్చిన సంగతి తెలిసిందే.అందు కోసమే అంటూ రాష్ట్ర ప్రభుత్వం? మద్యం విక్రయాలను ప్రైవేట్ వ్యాపారుల చేతి నుంచి ప్రభుత్వ అధీనంలోకి తీసుకుంది. గత ఏడాది మద్యం పాలసీ ప్రకారం రాష్ట్రంలో 2,934 మద్యం షాపులు కొనసాగుతున్నాయి. వీటి సంఖ్యను ఏమాత్రం తగ్గించకుండానే యధాతథంగా కొనసాగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంటే మద్య నిషేధం అన్న మాటను కాదు కాదు హామీని అటకెక్కించేసిందన్న మాట

## రూ.5 లక్షలు సుపారీ ఇచ్చి భర్తను హత్య చేయించిన భార్య..!

తిరుపతి, అక్టోబరు 3, ఈ మధ్య మరో వ్యక్తితో వివాహేతర సంబంధాలు పెట్టుకోవడం.. అడ్డుగా ఉన్న భర్తల ప్రాణాలు తీసిన ఘటనలు వరుసగా వెలుగు చూస్తున్నాయి? కుటుంబం కోసం సంపాదనతో భర్త బిజీగా ఉంటే? మరో వ్యక్తితో రంకు నడుపుతోన్న కొందరు ముదురు మహిళలు.. ప్రియుడిని విడిచి ఉండలేక.. అడ్డుగా ఉన్న భర్తనే లేకుండా చేస్తున్నారు.. తాజాగా ఇలాంటి మరో ఘటన చిత్తూరు జిల్లాలో వెలుగు చూసింది? ప్రియుడు మోజులో పడిపోయిన ఓ వివాహిత.. భర్తను హత్య చేయించింది.. ప్రియురాలి కోసం ఐదు లక్షల రూపాయిలు సుపారీ ఇచ్చి.. ఆమె భర్తను హత్య చేయించాడు ప్రియుడు.. ఏదైనా.. దొంగతనం, వివాహేతర సంబంధాలు ఎక్కువ కాలం గుట్టుగా సాగవు అంటారు కదా.. పోలీసుల విచారణలో అసలు విషయం బయటపడింది. చిత్తూరు జిల్లా కుప్పంలో ఈ నెల 25వ తేదీన గేరిగేచినేపల్లి గ్రామానికి చెందిన హరీష్ కుమార్ అనే వ్యక్తి కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు అందింది.. తన భర్త కనిపించకుండా పోయాడంటూ అతని భార్య స్నేహ పోలీసులను ఆశ్రయించింది.. అయితే, ఈ నెల 28వ తేదీన గణేష్ పురం అటవీ ప్రాంతంలో హరీష్ కుమార్ మృతదేహం లభించింది? దీనిపై ఆరా తీసిన పోలీసులు అసలు రహస్యాన్ని బయటపెట్టారు.. సతీష్ కుమార్ భార్య స్నేహకు, టేకుమాను తాండా గ్రామానికి చెందిన సతీష్ నాయక్ తో పరిచయం ఏర్పడకింది.. అది కాస్తా అక్రమ సంబంధానికి దారితీసింది.. ఇక, తమ సంబంధానికి భర్త సతీష్ కుమార్ అడ్డు వస్తున్నాడని.. అతడిని అడ్డుతొలగించుకోవాలని ఈ అనైతిక సంబంధం నెరుపుతోన్న జంట ప్లాన్ చేసింది.. ప్రియురాలి కోసం వీర్నమల తాండ గ్రామానికి చెందిన నలుగురికి 5 లక్షల రూపాయలు సుఫారీ ఇస్తానని చెప్పి.. సతీష్ కుమార్‌ని హత్య చేయించాడు సతీష్ నాయక్.. మొత్తగా సతీష్ కుమార్ మృతదేహం లభ్యం కావడం.. అతని భార్య ఫిర్యాదుతో అనుమానం వచ్చిన పోలీసులు.. దర్యాప్తు జరపగా.. తీగ లాగితే డొంకంతా కదిలినట్టు? ఈ హత్య వ్యవహారం వెలుగు చూసింది.. ఈ కేసులో ఆరుగురిని అరెస్ట్ చేసిన కుప్పం పోలీసులు, రిమాండ్‌కు తరలించారు.

## రేషన్ షాపుల్లో సరుకల కోత

నెల్లూరు, అక్టోబరు 3, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులకు జగన్మోహన్ రెడ్డి సర్కార్ దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. వైసిపి సర్కార్ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో అంటే 2019 జూన్ మాసంలో? ఆంధ్రప్రదేశ్లోని రేషన్ కార్డుదారులకు బియ్యంతో పాటు 92 లక్షల కిలోల కందిపప్పు, 64 లక్షల కిలోల పంచదార, 14 లక్షలు కిలోల గోధుమ పిండి, రెండు లక్షల కిలోల ఉప్పు అందించారు.అయితే 2022 సెప్టెంబర్ మాసంలో బియ్యం తో పాటు 31 లక్షల కిలోల కందిపప్పు, 40 లక్షల కిలోల పంచదార మాత్రమే ఇస్తున్నారు. చంద్రబాబు హయాంలో రేషన్ కార్డు దుకాణానికి వెళితే బియ్యం తప్ప మరేమీ దొరకవని ఎన్నికల ప్రచారంలో చెప్పిన సీఎం జగన్? తాను అధికారం చేపట్టాక అప్పటి వరకు ఇస్తున్న నిత్యవసరాలకు కోత పెట్టారు. ఇందులో ఇంకా కోత పెట్టేందుకు రంగం సిద్ధం చేసింది జగన్మోహన్ రెడ్డి సర్కార్. దీంతో రేషన్ కార్డుదారులు ఆందోళన చెందుతున్నారు.

## నుడా వైస్ చైర్మన్ గా బాపిరెడ్డి

నెల్లూరు నెల్లూరు అర్బన్ రెవెలప్మెంట్ వైస్ చైర్మన్ గా తెలుగు గంగ స్పెషల్ కలెక్టరుగా విధులు నిర్వహిస్తున్న టి. బాపిరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది .గతంలో బాపిరెడ్డి నుడా వీసీ గా పనిచేసివున్నారు .2వ సారి నుడా వీసీగా బాపిరెడ్డి బాధ్యతలు స్వీకరించనున్నారు .గతంలో ఈయన వీసీగా పనిచేసినప్పుడు అక్రమలే అవుట్లపై అపరాధరుసుము వేసి దాదాపు పది కొట్ల రూపాయల దాకా ప్రభుత్వానికి అదాయం సమకూర్చారు.ప్రస్తుతం నుడా పరిధిలో ఇబ్బడి ముబ్బడిగా అక్రమ లే ఔట్లు వెలసి ఉన్నాయి .నుడా అవినీతి ఊబిలో కూరుకపోయి ఉంది .గత ,ప్రస్తుతం తప్పుకోనున్న వీసీ లు నుడా ని చట్టవిరుద్ధ పనులకు కేర్ ఆఫ్ అడ్రస్ గా మార్చేశారు .ఇష్టానుసారంగా అందిన కాడికి దోచుకున్నారు. ఆ సమయంలో కోట్లాన్ కోట్ల రూపాయలు గోల్మాల్ అయ్యాయి .

# ముగిసిన మంగళయాన్ మిషన్...?

నెల్లూరు, అక్టోబరు 3, భారతదేశం ఆర్బిటర్ క్రాఫ్ట్ ప్రొపెల్లెంట్ అయిపోయింది. దాని బ్యాటరీ సురక్షిత పరిమితిని మించి ఖాళీ అయింది, దేశ తొలి అంతర్ గ్రహమిషన్ 'మంగళ్యాన్' ఎట్టకేలకు తన సుదీర్ఘ ఇన్నింగ్స్‌ను పూర్తి చేసి ఉండవచ్చనే ఊహాగానాలకు ఆజ్యం పోసింది.రూ. 450 కోట్ల విలువైన మార్స్ ఆర్బిటర్ మిషన్ నవంబర్ 5, 2013న పిఎస్ ఎల్వి-సి25లో ప్రయోగించారు. ఎంఓఎం అంత రిక్ష నౌకను సెప్టెంబరు 24, 2014న దాని మొదటి ప్రయత్నంలో విజయవంతంగా మార్టిన్ కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. ప్రస్తుతం, ఇంధ నం మిగిలి లేదు. ఉపగ్రహ బ్యాటరీ ఖాళీ అయిందని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) వర్గాలు పిటిఐకి తెలిపాయి. లింక్ పోయింది. అయితే, ఇక్కడ ప్రధాన కార్యాలయం ఉన్న దేశ జాతీయ అంతరిక్ష సంస్థ నుండి అధికారిక సమాచారం లేదు. ఇస్రో ఎంఓఎం వ్యోమనౌకపై కక్ష్యలో విన్యాసాలు చేస్తూ గతంలో రాబోయే గ్రహణాన్ని నివారించడానికి దానిని కొత్త కక్ష్యలోకి తీసుకువెళ్లింది.కానీ ఇటీవల ఏడున్నర గంటల పాటు కొనసాగే గ్రహణాలతో సహా బ్యాక్-టు-బ్యాక్ గ్రహణాలు ఉన్నాయి, అధికారులు చెప్పారు, వృద్ధాప్య ఉపగ్రహంలో ఉన్న ప్రొపెల్లెంట్ అంతా వినియోగించబడిందని పేర్కొంది. శాటిలైట్ బ్యాటరీ కేవలం ఒక గంట మరియు 40 నిమిషాల గ్రహణ వ్యవధిని నిర్వహించడానికి రూపొందించబడింది కాబట్టి, సుదీర్ఘ గ్రహణం సురక్షిత పరిమితిని మించి బ్యాట రీ ని ఖాళీ చేస్తుందని మరొక అధికారి తెలిపారు.మార్స్ ఆర్బిటర్ క్రాఫ్ట్ దాదాపు ఎనిమిదేళ్ల పాటు పని చేసిందని, దాని రూపొందించిన ఆరు నెలల మిషన్ జీవితానికి మించి పనిచేశారని ఇస్రో అధికారులు గుర్తించారు. ఇది తన పనిని పూర్తి చేసింది. గణనీయమైన శాస్త్రీయ ఫలితాలను ఇచ్చిందని వారు చెప్పారు. మిషన్ యొక్క లక్ష్యాలు.. ప్రధానంగా సాంకేతికమైనవి , ప్రయాణ దశలో తగినంత స్వయంప్రతి పత్తితో పని చేయగల మార్స్ ఆర్బిటర్ స్పేస్‌క్రాఫ్ట్ రూపకల్పన, సాక్షాత్కారం ప్రయోగాన్ని కలిగి ఉన్నాయి; మార్స్ కక్ష్య చొప్పిం చడం లేదా సంగ్రహించడం, మార్స్ చుట్టూ కక్ష్యలో దశ. వాతావరణ ప్రక్రియలు, ఉపరితల ఉష్ణోగ్రత వాతావరణ తప్పించుకునే ప్రక్రియపై డేటాను సేకరించే ఐదు శాస్త్రీయ పేలోడ్‌లను (మొత్తం 15 కిలోలు) తీసుకువెళ్లారు.మార్స్ కలర్ కెమెరా (ఎంసిసి), థర్మల్ ఇన్‌ఫ్రారెడ్ ఇమేజింగ్ స్పెక్ట్రోమీటర్ (టిఐ ఎస్), మార్స్ కోసం మీథేన్ సెన్సార్ (ఎంఎస్ ఎం ), మార్స్ ఎక్సోస్పిరిక్ న్యూట్రల్ కంపోజిషన్ ఎనలైజర్ (ఎంఇఎన్‌సిఏ) లైమాన్ ఆల్ఫా ఫోటోమీటర్ (ఎల్‌ఏపి) అనే పరికరాలు ఉపయోగించారు. ఎంఓఎం ఖర్చు-ప్రభావం, తక్కువ వ్యవధిలో సాక్షాత్కారం, ఆర్థిక మాస్-బడ్జెట్, ఐదు భిన్నమైన సైన్స్ పే లోడ్ ల సూక్ష్మీకరణ వంటి అనేక అవార్డులతో ఘనత పొందిందని ఇస్రో అధికారులు సూచించారు.ఎంఓఎం తాలూకు అత్యంత దీర్ఘవృత్తాకార కక్ష్య జ్యామితి ఎంసిసి దాని సుదూర బిందువు వద్ద మార్స్ యొక్క 'పూర్తి డిస్క్' యొక్క స్నాప్ షాట్‌లను మరియు సమీప స్థానం నుండి సూక్ష్మ వివరాలను తీయడానికి వీలు కల్పించింది. ఎంసిసి వెయ్యి కంటే ఎక్కువ చిత్రాలను రూపొందించింది మార్స్ అట్లాస్‌ను ప్రచురించింది.ఇంతలో, రెడ్ ప్లానెట్‌కు ఫాలో-ఆన్ మంగళయాన్ మిషన్‌పై ప్రణాళికలు ఇంకా దృఢపరచబడలేదు. భవిష్యత్ మార్స్ ఆర్బిటర్ మిషన్ (ఎంఓఎం-2) కోసం ఇస్రో 2016లో అనౌన్స్‌మెంట్ ఆఫ్ ఆపర్చునిటీస్(ఏఓ)తో వచ్చింది, అయితే రాబోయే 'గగన్ యాన్', చంద్రయాన్-3తో అది ఇంకా డ్రాయింగ్ బోర్డులో ఉందని అధికారులు అంగీకరించారు. ఆదిత్య -ఎల్1 ప్రాజెక్టులు స్పేస్ ఏజెన్సీ ప్రస్తుత ప్రాధాన్యత జాబితాలో ఉన్నాయి.భవిష్యత్తులో ప్రయోగ అవకాశం కోసం అంగారక గ్రహం చుట్టూ తదుపరి కక్ష్య మిషన్‌ను కలిగి ఉండాలని ఇప్పుడు ప్రణాళిక చేయబడింది. సంబంధిత శాస్త్రీయతను పరిష్కరించడానికి మార్స్ చుట్టూ ఆర్బిటర్ మిషన్ (ఎంఓఎం-2)లో ప్రయోగాలు చేయ డానికి భారతదేశంలోని ఆసక్తిగల శాస్త్రవేత్తల నుండి ప్రతిపాదనలు అభ్యర్థించబడ్డాయి. సమస్యలు మరియు విషయాలు. ప్రస్తు తానికి ఆమోదించిన జాబితాలో లేదని ఏఓ అన్నారు. ఎంఓఎం-2పై అప్‌డేట్ గురించి అడిగినప్పుడు ఒక సీనియర్ ఇస్రో అధికారి చెప్పారు. పరిశోధన సంఘంతో విస్తృత సంప్రదింపుల ఆధారంగా మేము ప్రాజెక్ట్ ప్రతిపాదనలు మరియు పేలోడ్‌లను రూపొందించాలి" అని అధికారి తెలిపారు. ఇది ఇప్పటికీ డ్రాయింగ్ బోర్డ్‌లో ఉంది. అయితే మిషన్‌ను ఖరారు చేయడానికి మరికొన్ని వివరాలు అంతర్జాతీయ సహకారం అవసరమన్నారు.

# ధనలక్ష్మి అనే మహిళపై అమానుషంగా దాడి చేసిన శ్రీకాళహస్తి సిఐ అంజుయాదవ్ ను సస్పెండ్ చేయాలి

### ఐద్వా డిమాండ్

బద్వేలు శ్రీకాళహస్తి పట్టణంలో సెప్టెంబర్ 30 వతేది రాత్రి ధనలక్ష్మి అనే మహిళపై దురుసుగా ప్రవర్తించి దాడి చేసిన సీఐ అంజు యాదవ్ ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ భారత ప్రజాతంత్ర మహిళ సంఘం (ఐద్వా) బద్వేల్ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కమిటీ సభ్యురాలు గౌతమి, పట్టణ అధ్యక్షురాలు అనంతమ్మలు సంయుక్తంగా మాట్లాడుతూ..... తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలో సిఐ అంజు యాదవ్ గారు శృతిమించి ప్రవర్తించరని, ఆపరేషన్ చేసుకున్న మహిళ అనే విషయం మరచి నడిరోడ్డుపై దురుసుగా వ్యవహరించి,అంతటితో ఊరుకోకుండా ఆ మహిళను పోలీస్ స్టేషన్ కు తీసుకెళ్లి ఇష్టం వచ్చినట్లు కొట్టడం దుర్మార్గమైన చర్యఅని ఈ ఘటనకు బాధ్యులైన సిఐ అంజు యాదవ్ ను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.శ్రీకాళహస్తి పట్టణం శ్రీరామనగర్ కాలనీ సమీపంలో హరి, ధనలక్ష్మి దంపతులు హోటల్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. ఇదిలా ఉండగా శుక్రవారం రాత్రి 10గంటల తరువాత శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐ అంజూయాదవ్ తన సిబ్బందితో కలసి హరి హోటల్ వద్దకు వెళ్లారు. హోటల్ నిర్వాహకుడు హరి గురించి సీఐ అంజూయాదవ్ అడిగారు. ఈ సందర్భంగా ఆయన ఎక్కడ వెళ్లాడో తనకు తెలియదని హరి భార్య ధనలక్ష్మి చెప్పింది. హరి తప్పించుకు తిరుగుతున్నారని సీఐ అంజూయాదవ్ ఈ సందర్భంగా ధనలక్ష్మికి తెలియచేసింది. అంతటితో ఊరుకోకుండా రాత్రి 10గంటలు దాటినా హోటల్ ఎందుకు నిర్వహిస్తున్నారని ధనలక్ష్మిని హెచ్చరించింది. ఈ సందర్భంగా సీఐ అంజూయాదవ్, ధనలక్ష్మికి మధ్య మాటలు పెరిగాయి. దీంతో అంజాయాదవ్ కు ఆగ్రహం కట్టలు తెంచుకుంది. తననే మర్యాద లేకుండా మాట్లాడుతావా..? అంటూ ధనలక్ష్మిని బలవంతంగా తోసుకుంటూ పోలీసు వాహనం ఎక్కించడానికి ప్రయత్నించింది. ధనలక్ష్మి భయపడి పోలీసు వాహనం ఎక్కకుండా భోరున విలపించినా... అంజూయాదవ్ పట్టించుకోకుండా, తాను నెల రోజుల కిందటే పెద్ద ఆపరేషన్ చేసుకున్నానని... తాను ఏం తప్పు చేశానని స్టేషన్ తీసుకెళుతున్నారని... తనను వదలి పెట్టాలని ధనలక్ష్మి వేడుకున్నప్పటికీ సీఐ అంజూయాదవ్ కరుణించ కుండా ధనలక్ష్మిని బలవంతంగా తోసుకుంటూ ఈడ్చుకుంటూ బట్టలు ఊడిపోతున్న పట్టించుకోకుండా, నెట్టుకుంటూ తీసుకెళ్లి పోలీసు వాహనం ఎక్కించారు. ఆమె రోదనలు పోలీసులు ఎవరూ పట్టించుకోలేదు. ఆ తరువాత ధనలక్ష్మిని శ్రీకాళహస్తి 1వ పట్టణ పోలీసు స్టేషన్ కు తీసుకొచ్చారు. అక్కడ ఆమెపై లాఠీలు ఝుళిపించారు. ధనలక్ష్మిపై గంజాయి, అక్రమ మద్యం కేసు పెట్టడానికి ప్రయత్నించారు. తనను చంపినా సంతకం పెట్టనని ధనలక్ష్మి మొండికేసింది. ఆ తర్వాత ఎట్టకేలకు ధనలక్ష్మిని రాత్రి 2 గంటల సమయంలో పోలీసులు విడిచిపెట్టారు. ధనలక్ష్మి వెంట వెళ్లిన పదవ తరగతి చదివే ఆమె కొడుకుకు కూడా పోలీసు లాఠీ తో కొట్టడం జరిగింది. ధనలక్ష్మి ప్రస్తుతం తిరుపతి రుయాలో చికిత్స పొందుతోంది. ధనలక్ష్మిపై శ్రీకాళహస్తి 1వ పట్టణ సీఐ అంజూయాదవ్ చేసిన దౌర్జన్యాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) బద్వేలు పట్టణ కమిటీ ఖండిస్తున్నది. ఆమెపై శాఖాపరంగా చర్యలు తీసుకోవాలని, ధనలక్ష్మికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఐద్వా పట్టణ నాయకురాళ్లు గోవిందమ్మ,ఆఫ్రిన్, రమాదేవి,నారాయణమ్మ, లక్ష్మీదేవి, మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న ప్రభుత్వంలోనే మైనారిటీల సంక్షేమానికి, అభివృద్ధికి పెద్ద పీట

### రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ బాషా

కడప జగనన్న ప్రభుత్వం లోనే మైనారిటీల సంక్షేమం, అభివృద్ధి కి పెద్ద పీట వేస్తున్నాం. మైనారిటీ, పేద బడుగుబాలహీన వర్గాల ప్రజలు సంక్షేమ పథకాలను తెలుసుకొని లబ్ది పొందాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్ అన్నారు.సోమవారం నగరంలోని 35వ డివిజన్ పరిధిలోని కార్పొరేటర్ షేక్ షంషేర్ బాషా వారి ఆధ్వర్యంలో నకాష్ -2వ సచివాలయం పరిధిలోని నకాష్, కేజర్ మసీదు వీధి, గోపాల్ స్వామి గుడి వీధి, మకాం గడ్డ వీధి పలు ప్రాంతాలలో పర్యటన చేశారు43 వ రోజు న "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా ప్రారంభించారు.ఈ సందర్భంగారాష్ట్రఉపముఖ్యమంత్రి.. స్థానిక కార్పొరేటర్, నాయకులు, అధికారులతో కలిసి.. ఆయా వీధుల్లో నివాసాలన్నింటినీ తిరిగారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి.. ప్రభుత్వ పథకాల లబ్దిదారులతో నేరుగా మాట్లాడారు. పథకాల లబ్ధి సమాచారంతో కూడిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి సంతకం చేసిన బుక్ లెట్‌ను అందజేశారు. కార్యక్రమంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందుతున్నవారు ప్రభుత్వ పాలనపై సంతృప్తి వ్యక్తం చేయగా.. పలువురు తమ సమస్యలను అంజాద్ బాషా దృష్టికి తీసుకురాగా.. వెంటనే పరిష్కరించాలని సంబందిత అధికారులకు రెఫర్ చేశారు. రాష్ట్ర ప్రజల సంక్షమం, అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయంగా.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఏవిధంగాప్రజలకుచేరుతున్నాయని.. ఉపముఖ్యమంత్రి ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు సంతృప్త స్థాయిలో అందడం.. జగన్ మోహన్ రెడ్డి పారదర్శక పాలనకు అద్దం పడుతోందన్నారు. కార్యక్రమంలో... ప్రతి కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తోన్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై లబ్దిదారుల మనోభావాలను తెలుసుకుంటూ ముందుకు సాగారుఈ కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రితో పాటు 35వ డివిజన్ కార్పొరేటర్ షేక్ షంషేర్ బాషా, వైఎస్ ఆర్సిపి యువ నాయకులు అహమ్మద్ బాషా, అల్లాబకష్, వైకాపా నగర మైనారిటీ అధ్యక్షులు షఫీ, వైకాపా నాయకులు, నాయకురాళ్లు, వివిధ కార్పొరేషన్ ల ఛైర్మన్ లు, డైరెక్టర్లు, ఇతర నగర కార్పొరేటర్లు, మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రమణారెడ్డి, సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మునుగోడు ఉప ఎన్నికలో రాజగోపాలరెడ్డి గెలుపు అంత తేలిక కాదా?

ఏ ముహూర్తంలో కాంగ్రెస్ ఎంఎల్ఏగా రాజీనామా చేసి బీజేపీలో చేరారో అప్పటి నుండి కోమటిరెడ్డి రాజగోపాలరెడ్డిని కష్టాలు వెంటాడుతునే ఉన్నాయి. మునుగోడు అసెంబ్లీ ఉప ఎన్నికలో తనదే గెలుపని రాజగోపాల్ కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా కు చెబుతున్నా వాస్తవానికి అంత సీన్ లేదనే అనిపిస్తోంది. పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి నాయకత్వంలో పనిచేయలేక కోమటిరెడ్డి బ్రదర్స్ లో తమ్ముడైన రాజగోపాల్ కాంగ్రెస్ లో నుండి బీజేపీలోకి వెళ్ళిపోయారు.అప్పటినుండి రాజగోపాల్ ను కష్టాలు వెంటాడుతునే ఉన్నాయి. తాజాగా మర్రిగూడ మండలం బీజేపీ అధ్యక్ష కార్యదర్శులు చెరుకు శ్రీరాములు కొత్తమల్లయ్యలు బీజేపీకి రాజీనామా చేసి కారెక్కేశారు. వీళ్ళతో పాటు వీళ్ళ మద్దతుదారుల్లో చాలామంది వెళ్ళిపోయారు.విషయం ఏమిటంటే కాంగ్రెస్ నుండి తాను రాజీనామా చేసేయగానే తనతో పాటు తన మద్దతుదారులంతా రాజీనామాలు చేసేస్తారని అనుకున్నారు. అయితే ఎవరో కొద్దిమంది మాత్రమే రాజీనామా చేశారు. మరికొంతమంది టీఆర్ఎస్ లోకి వెళ్ళిపోయారు.మిగిలిన వాళ్ళంతా ఇంకా కాంగ్రెస్ లోనే కంటిన్యూ అవుతున్నారు. వీళ్ళను బీజేపీలోకి రమ్మని ఎంత ఒత్తిడి పెడుతున్నా రావటంలేదు. అంటే తన మద్దతుదారుల్లో ఎక్కువమంది బీజేపీలో చేరకపోవటం ఒక నష్టమైతే బీజేపీలోని నేతలే టీఆర్ఎస్ లోకి వెళిపోవటం మరోనష్టం. ఇదే సమయంలో ఒరిజినల్ కమలం పార్టీ నేతలకు రాజగోపాల్ తో వచ్చిన కొద్ది మంది నేతలకు ఏ మాత్రం పడటం లేదు.రెండు వర్గాల నేతల మధ్య ఆధిపత్యం గొడవల వల్ల ఒరిజినల్ బీజేపీ నేతలు ప్రచారానికి దూరంగా ఉన్నారు.

# కడప పర్యాటకానికి రాష్ట్ర అవార్డుతో గౌరవం

కడప వై.ఎస్.ఆర్. జిల్లా కేంద్రంగా పనిచేస్తున్న రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటికి రాష్ట్రస్థాయిలో ఉత్తమ పర్యాటక సంస్థ అవార్డు దక్కడం జిల్లాలోని పర్యాటక రంగానికి గౌరవం దక్కినట్లు అయిందని ఎమ్.ఎమ్. హాస్పిటల్స్ ఎండి డా. ఎస్. మహబూబ్ పీర్ అన్నారు. సోమవారం మానస ఇన్‌లో లయన్స్ క్లబ్ ఆఫ్ కడప అన్నమయ్య, పోతుల చిన్న ఓబుల్ రెడ్డి, కంచమ్మ, సరస్వతమ్మ స్మారక ట్రస్ట్‌లతో కలసి 'కడప పర్యాటకానికి పట్టాభిషేకం' అంశంపై సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డా. మహబూబ్ పీర్ మాట్లాడుతూ జిల్లాకు అవార్డు దక్కడం వెనుక సభ్యులందరి కృషి ఉందని ఈ అవార్డు మనకందరికి గర్వకారణమని రాయలసీమ స్థాయిలో ఇతర జిల్లాలకు కూడా అవార్డులు వచ్చేందుకు స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. సభాధ్యక్షులు పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ కె. చిన్నప రెడ్డి మాట్లాడుతూ ఈ అవార్డు ద్వారా కడప జిల్లా పర్యాటక రంగానికి ప్రత్యేకమైన గుర్తింపు, గౌరవం లభిస్తాయన్నారు. పర్యాటకాభివృద్ధిలో జిల్లా అధికారుల కృషికి తమ సంస్థలు పూర్తిగా సహకరిస్తాయని తెలిపారు. ఈ విజయంతో గండికోటకు యునెస్కో గుర్తింపు దక్కేంతవరకు కృషిచేయాలని సూచించారు. గండికోటలో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా బడ్జెట్ హోటళ్ళకు అవకాశం ఇవ్వాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. పోతుల ట్రస్ట్ చైర్మన్ పోతుల వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ రాయలసీమ సంస్థ కృషి వృధా కాలేదని మరిన్ని అవార్డులకు స్ఫూర్తినిస్తోందన్నారు. లయన్స్ లాంటి సంస్థ సహకారం లభించడం మరింత గట్టిగా కృషిచేసేందుకు అవకాశాన్నిస్తోందన్నారు. లయన్స్ క్లబ్ జిల్లా అధ్యక్షులు డా. ఆర్. రంగనాథ రెడ్డి మాట్లాడుతూ సంస్థ కృషిని గుర్తించి అవార్డునిచ్చి ప్రోత్సహిస్తున్నందుకు రాష్ట్ర పర్యాటక అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. లయన్ పద్మప్రియ చంద్రారెడ్డి మాట్లాడుతూ జిల్లా రచయితలనుంచి పర్యాటక రంగంపై మరిన్ని పుస్తకాలు రావాలని కోరారు. రాయలసీమ టూరిజం సంస్థ కోశాధికారి బాలగొండ గంగాధర్ మాట్లాడుతూ మన సంస్థ కృషి జిల్లాకు గర్వకారణంగా నిలవాల్సి ఉందన్నారు

## ప్రభుత్వం పనితీరు కునిరసనగా బాదుడే బాదుడు

చెన్నూరు మూడేళ్ల కాలంలో రాష్ట్ర వైసీపీ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని ప్రభుత్వ పనితీరు కు నిరసనగా ఆదివారం చెన్నూరు మండలం కొండపేట గ్రామంలో తెలుగుదేశం పార్టీ చెన్నూరు మండల అధ్యక్షుడు. విజయ భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. కరపత్రాల ద్వారా ప్రతి ఇంటికి వెళ్లి వైసిపి ప్రభుత్వం తీరుపై ప్రచారం నిర్వహించారు. ధరలు పెరుగుదల ఆర్టీసీ ఛార్జీల పెంపు. పక్కా గృహాలు. తదితర వాటిపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. బాదుడే బాదుడు కార్యక్రమం ద్వారా ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు విజయ భాస్కర్ రెడ్డి. మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్. ఇంది రెడ్డి శివారెడ్డి. మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మూడు సంవత్సరాల కాలంలో అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని వారు ఆరోపించారు. ఇసుక అక్రమ రవాణా. మద్యం అమ్మకాలు భూముల ఆక్రమణ. వాటిపైనే వైసీపీ ప్రభుత్వం దృష్టి పెట్టిందని ప్రజల పట్ల ఏమాత్రం ఆలోచించడం లేదన్నారు. వైసీపీ ప్రభుత్వాన్ని గద్దె దించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఆకుల చలపతి. మల్లికార్జున్ రెడ్డి. మటన్ లక్ష్మీనారాయణ. పార్వతి రెడ్డి. మాజీ జెడ్పిటిసి చెన్నయ్య. దళిత నాయకులు రాంప్రసాద్. చిన్నయ్య. మైనార్టీ నాయకులు ఖాజా హుస్సేన్ షబ్బీర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పేద మధ్య తరగతి వారికి సేవలందించడమే లక్ష్యం

### డాక్టర్ విజయ్ కిషోర్ రెడ్డి

కడపపేద మధ్యతరగతి వారికి సేవలందించడమే లక్ష్యమని ప్రముఖ డాక్టర్ విజయ్ కిషోర్ రెడ్డి తెలిపారు ఆదివారం రాజారెడ్డి వీధిలోని పాత గ్రేస్ నిర్మల హాస్పిటల్ లోని నూతనంగా నిర్మించిన కిషోర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఉప ముఖ్యమంత్రి అంజాద్ భాష ఏపీఎస్ ఆర్టీసీ చైర్మన్ దుగ్గాయిపల్లి మల్లికార్జున్ రెడ్డి జిల్లా పరిషత్ చైర్మన్ ఆకే పాటి అమర్నాథ్ రెడ్డి రాజంపేట ఎమ్మెల్యే మల్లికార్జునరెడ్డి ఎమ్మెల్సీ గోవిందరెడ్డి ఆహార భద్రత చైర్మన్ చిత్త విజయ్ ప్రతాప్ రెడ్డి లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ విజయ్ కిషోర్ రెడ్డి వైద్య వృత్తిని ఎంచుకొని పేదలకు సేవ చేయడం ఎంతో అభినందనీయమని తెలిపారు గత పది సంవత్సరాలుగా జిల్లాలో వైద్య సేవలలో పేరు ప్రఖ్యాతలు గడిచారని తెలిపారు. అనంతరం డాక్టర్ విజయ కిషోర్ రెడ్డి మాట్లాడుతూ డిప్యూటీ కమర్షియల్ టాక్స్ అధికారి సతీమణి విజయలక్ష్మి సహాయ సహకారాలతో ఇదివరకే జిల్లాలో పోరుమామిళ్లలో వైద్యశాల ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తున్నామని ఇప్పుడు కడపలో నూతనంగా కార్పొరేట్ వైద్యశాలలకు దీటుగా కిషోర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో అత్య అధునాతన పరికరాలతో మెరుగైన సౌకర్యాలు కల్పించి 24 గంటలు ఎమర్జెన్సీ వైద్య సేవలు అందుబాటులో కి తెచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో సీకే దీన్నె జడ్పిటిసి సభ్యులు నరేన్ రామానుజన్ రెడ్డి, మేడ మధుసూదన్ రెడ్డి, చిత్త ప్రణీత్ రెడ్డి, నగరంలోని పలువురు ప్రముఖ డాక్టర్లు, అభిమానులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కాల్వల పరిశుభ్రతే లక్షం

### -- వెంకట దాస్. మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్

నంద్యాల పట్టణంలో కాలువలను, శుభ్రం చేయడంతోపాటు, నీటికాలుష్యాన్ని నివారించేందుకు పట్టణ వాసులు భాగస్వాములు కావాలని అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ పిలుపునిచ్చారు. పరి శుభ్రత లో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో , సిబ్బందితో కలిసి అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా అక్కడి కాలువల వెంట పేరుకుపోయిన చెత్త చెదారం, ఇతర వ్యర్థాలను ఏరి శుభ్రం చేయాలని తగు సూచనలు చేశారు . అనంతరం అసిస్టెంట్ కమిషనర్ వెంకట దాస్ .మాట్లాడుతూ కాలువల్లో వ్యర్థాలు పౌరులు, వ్యాపారులకు తగిన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు వెల్లడించారు. కాలువల్లో వ్యర్థాలు ఇష్టానుసా రంగా వేయడంతో దిగువ ప్రాంతాల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని వెల్లడించారు. కాలుష్యకారక ప్రాంతాలపై ఇప్పటికే అవగాహన కల్పించామని తెలిపారు. హోటల్ యజమానులు, ప్రజలు పాల్గొని జలకా లుష్యాన్ని నివారించేందుకు సహకరించాలని కోరారు. కాలువలపై ఉన్న వంతెనల వద్ద ప్ర త్యేకంగా కంచె అమర్చాలని హెచ్చరిక బోర్డు లను ఏర్పాటు చేయాలని సిబ్బంది కి సూచించారు.

## ఇరువురు హో ంగార్డులను అభినందించిన కమాండెంట్..

వారి నిజాయితీని మెచ్చి, గుర్తింపుగా తన కార్యాలయానికి పిలిపించి, పుష్ప గుచ్చాలు ఇచ్చి శాలువాలతో సత్కరించిన కమాండెంట్..



కర్నూలు : కర్నూలు జిల్లాకు చెందిన ఇరువురు హోంగార్డులు శ్రీ వై. మల్లికార్జునరావు హెచ్‌జి 25, కర్నూలు సబ్‌యూనిట్‌కు చెందిన వి.మహేష్ హెచ్‌జి 1087 కర్నూలు డిటిసి (డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ కమీషనర్ కార్యాలయం) లో పనిచేస్తున్నారు, స్పీడ్ గన్ డ్యూటీకి వెళ్తుండగా, రోడ్డుపై హ్యాండ్ బ్యాగ్ కనిపించింది.డోన్ దారిలో లక్ష్మీపురం బస్ స్టాప్ దగ్గర, దానిని తెరిచి చూడగా అందులో 18 గ్రాముల బంగారం, సెల్‌ఫోన్, 500 నగదు కనిపించాయి. వెంటనే హ్యాండ్‌బ్యాగ్‌లో ఉన్న వారి ఫోన్ నంబర్‌కు కాల్ చేసి తాలూకా పోలీస్ స్టేషన్‌కు పిలిపించి తాలూకా పోలీస్ ఇన్‌స్పెక్టర్, సిబ్బంది సమక్షంలో నగదు, బంగారం, మొబైల్ బాధితులకు అందజేసారు.నివారి సేవలకు గుర్తింపు గా ఈరోజు కమాండెంట్ శ్రీ, యం,మహేష్ కుమార్ గారు కర్నూల్లోని తన కార్యాలయానికి పిలిపించి ఇరువురు హోంగార్డులను సత్కరించి అభినందించారు,ప్రతి ఒక్క హోంగార్డ్ కూడా వీరిలా నీతి నిజాయితీగా విధులు నిర్వహించాలని సూచించారు.. ఈ కార్యక్రమము నందు RI, HGs, రమణ, i/c HC గోవిందరాజులు మరియు ఆఫీసు స్టాఫ్ పాల్గొనడం జరిగినది.

## మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును కలసిన ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి......

కావలి:అక్టోబర్3():దసరా వేడుకల సందర్భంగా నెల్లూరులోమాజీ ఉ



పరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు స్వర్ణ భారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దసరా వేడుకలకు ముఖ్య అతిధిగా విచ్చేసిన లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా ని శాలువా తో సత్కరించిఒంగోలు పార్లమెంటు సభ్యులుమాగుంట శ్రీనివాసులు రెడ్డి ఆహ్వానం పలికారు.అనంతరం దసరా వేడుకలలో భాగంగా దసరా వేడుక ప్రతిభకు పురస్కారం కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు తో కలిసి పాల్గొన్నారు.

## యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరునే కొనసాగించాలిరాష్ట్ర గవర్నర్ కు పోస్ట్ కార్డులు పంపిన:-టీడీపీ నాయకులు



ఎమ్మిగనూరు -- భారతదేశంలో తొలి హెల్త్ యూనివర్సిటీ విజయవాడలోని ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ అని, దేశానికి గర్వకారణమైన ఈ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును మారుస్తూ వైయస్సార్ పేరు పెట్టడం సరి కాదని, ఎన్టీఆర్ పేరు కొనసాగించక పోతే ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ కు ప్రజలే బుద్ది చెబుతారని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం స్థానిక కోట్ల క్యాంప్ కార్యాలయం నందు హెల్త్ యూనివర్సిటీ కి ఎన్టీఆర్ పేరు కొనసాగించాలని, ఎన్టీఆర్ పేరు తొలగించడాన్ని అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన తీర్మానాన్ని తిరస్కరించాలని కో?రూతూ. పోస్ట్ కార్డ్ ఉద్యమం చేపట్టారు. పోస్ట్ కార్డు లను రాష్ట్ర గవర్నర్ బిశ్వ భూషణ్ హరిచందన్ కు పంపారు.ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ వైద్యవిద్యకు ప్రత్యేక యూనివర్సిటీ ఉండాలన్న సంకల్పంతో... నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 1986 లో విజయవాడలో హెల్త్ యూనివర్సిటీ ను ఏర్పాటు చేశారని ఎన్టీఆర్ మరణాంతరం ఆ మహనీయుని జ్ఞాపకార్థం 1998 లో నారా చంద్రబాబు నాయుడు హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరును నామకరణం చేశారని గుర్తు చేశారు.36ఏళ్ళ క్రితం ఎన్టీఆర్ ఆలోచనలతో ప్రారంభమైన ఈ యూనివర్సిటీ కి నేడు ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఎన్టీఆర్ పేరును తొలగించి తన తండ్రి వై.యస్. రాజశేఖర రెడ్డి పేరు పెట్టేలా అసెంబ్లీలో బిల్లు ప్రవేశ పెట్టడం సరికాదన్నారు. ఈ నిర్ణయాన్ని ముఖ్యమంత్రి జగన్ వెనక్కి తీసుకుని ఆంధ్రుల ఆత్మ గౌరవానికి కారణమైన ఎన్టీఆర్ ను గౌరవించాలని కోరారు. వై.ఎస్. జగన్ కు తన తండ్రి వై.ఎస్.ఆర్. పై ప్రేమ ఉంటే హెల్త్ యూనివర్సిటీ కొత్తది నిర్మించి పేరు పెట్టుకోవాలని సూచించారు. వై.యస్. జగన్ అధికారం చేపట్టినప్పటి నుండి వివాదాస్పద నిర్ణయాలు చేయడం తప్పితే పేదలకు ఉపయోగపడే కార్యక్రమం ఒక్కటీ చేయలేదని మండిపడ్డారు. గత ప్రభుత్వ పథకాలకు , సంస్థలకు పేర్లు మార్చడం, కేంద్ర పథకాలకు స్టిక్కర్లు వేసుకోవడం సిగ్గుచేటన్నారు.టిడిపి ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ప్రకటిస్తే అప్పటి ప్రతిపక్ష నేతగా ఉన్న జగన్ సమర్థించి నేడు అధికారంలోకి వచ్చేసరికి మూడు రాజధానులు అంటూ.. మాట మార్చడం చూస్తుంటే జగన్ పిచ్చి తుగ్లక్ పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో... తెలుగుదేశం పార్టీ నాయకులు ఆరవీటి సుధాకర్ శెట్టి, గోనెగండ్ల మాజీ ఎంపీపీ కె.వి. కృష్ణారెడ్డి, బనవాసి ఆదినారాయణ రెడ్డి, కదిరికోట ఆదెన్న, జిల్లా మాజీ వక్ఫ్ బోర్డ్ డైరెక్టర్ జి.అల్తాఫ్, ఆంధ్రప్రదేశ్ ఉప్పర సగర ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, మునిసిపల్ మాజీ కౌన్సిలర్ హరి ప్రసాద్ రెడ్డి, ఎమ్మిగనూరు మండలం మాజీ ఆత్మ చైర్మన్ కందనాతి శ్రీనివాసులు, యన్. సురేష్ కుమార్, తెలుగు మహిళా నాయకురాలు గో కారమ్మ, ఎమ్మిగనూరు మండలం నాయకులు మాస్ మాన్ దొడ్డి శ్రీనివాసులు, బనవాసి శ్రీకాంత్ రెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకులు కె.యం. డి. జబ్బార్,పీర్ బాషా, గోరాబాషా, జోహార్ అబ్బాస్, అఫ్గాన్ వలీబాషా, మేటి వలి బాషా, పట్టణ ఎస్సీ నాయకులు రోజా ఆర్ప్ ఉసేని, దర్జి మోషన్న, సప్లయర్ బంగారప్ప, ఎస్. సాల్మన్, జాలవాడి ఏసన్న, కోట్ల క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ లు కె. శంకరన్న, యన్. ఆదెన్న తదితరులు పాల్గొన్నారు.

## అనంతవరం గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం....

కావలి:అక్టోబర్3:కావలి నియోజకవర్గం లోని దగదర్తి మండలంలో అనంతవరం గ్రామంలో 37వ రోజు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా సోమవారం ఎస్టి కాలనీలో కావలి నియోజకవర్గ శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి స్థానిక వైసీపీ నాయకులతో కలసి పర్యటించారు.ఈ సందర్భంగా గడప గడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న నవరత్నాల పథకాల అమలు పై ప్రతి ఒక్కరిని అడిగి తెలుసుకున్నారు.

## ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నూతన కమిటీ ఎంపిక

అభివాదం చేస్తున్న కమిటీ



ఎమ్మిగనూరు :--ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నూతన కమిటీని రాష్ట్రం నలుమూలల నుండి వచ్చిన ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలోని కుర్నీ కళ్యాణమండపం నందు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం పదవ రాష్ట్ర మహాసభ నిర్వహించబడింది. ఆంధ్ర ప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా పోలా రామాంజనేయులు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా పిల్లలమర్రి బాలకృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కామర్తి రాజు, కట్ట శివదుర్గారావు , సహాయ కార్యదర్శులు గా డోమపర్తి రామారావు, వాసా గంగాధరరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర కమిటీ సభ్యులుగా అనుముల వీరబ్రహ్మం, గోరు రాజు, పిచ్చుక ఆదిశేషు, వీర నాల శివనారాయణ, నందం చంద్రకళ , డొక్క ఓబులేష్, బషీర్, సంపత్ కుమార్, బి చంద్ర శేషాద్రి వెంకటేశ్వరరావు కనీకే లక్ష్మన్న, భరణి కాలప్ప, ఎన్ రమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## విజయ పాల డైరీ ని అమూల్ కి తాకట్టు పెట్టొద్దు

-సిఐటియు నాయకులు

నంద్యాల నంద్యాల కేంద్రంగా విజయ కో-ఆపరేటివ్ మిల్క్ డైరీ ని అమూల్ తో ఒప్పందం చేసుకోవాలని 15 కోట్లు కాకుంటే 20 కోట్లు అభివృద్ధికి సహకరిస్తామని సీఎం జగన్ చెప్పడం దుర్మార్గమని, దానికి డైరీ చైర్మన్ ఎస్వి జగన్మోహన్ రెడ్డి అంగీకరించడం కార్మికులను, రైతులను మోసపుచ్చడమేనని సిఐటియు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వి ఏసురత్నం,ఏ నాగరాజు, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు లక్ష్మణ్, కే మహమ్మద్ గౌస్ తెలిపారు, అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడం వల్ల ,ప్రస్తుతం డైరీలో ఉన్న 600 మంది కార్మికులు, ఉద్యోగుల కు ఉద్యోగ భద్రత ఉండదని అన్నారు. ,వంద మందికి పైగా రెగ్యులర్ ఉద్యోగులు ఉంటే వీరిలో కూడా 30% పిఆర్సి అమలు చేయాలని హైకోర్టును ఆశ్రయించారని అన్నారు. విజయ డైరీ పాలకవర్గ సమావేశంలో అమూల్ కు అప్పగించే విషయంపై మెజార్టీ సభ్యులు వ్యతిరేకించిన వాళ్ళందరినీ ఒప్పించే బాధ్యత ఎమ్మెల్యేలకు అప్పగించడం అంటే డైరెక్టర్లను, రైతులను బెదిరించి ,కార్మికులను బెదిరించైనా ఒప్పించేలా చేయమని పరోక్షంగా చెప్పడమే అని అన్నారు. రైతులు పాడి పశువులను నమ్ముకుని అనేక గ్రామాలు ఇప్పటికీ డైరీకి పాలను సరఫరా చేస్తూ ఉండాలని ప్రతి సంవత్సరం 8 కోట్లకు పైగా ఆదాయం వస్తుంటే ఇటువంటి డైరీని అమూల్ తో ఒప్పందం చేసుకోండని చెప్పడం దుర్మార్గమని అన్నారు. అమూల్ కు అప్పగించే విషయాన్ని వెనక్కి తీసుకోకుంటే రాబోయే కాలంలో రైతులను, కార్మికులను ,ప్రజలను సమీకరించి సిఐటియు ఆధ్వర్యంలో ప్రత్యక్ష ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు.

## త్రివిక్రమ్ పై ఐటం సాంగ్ ఒత్తిడి... సరే అంటాడా?



సూపర్ స్టార్ మహేష్ బాబు.. త్రివిక్రమ్ కాంబినేషన్ లో రూపొందుతున్న సినిమా మొదటి షెడ్యూల్ ను ఇటీవలే ముగించారు. దసరా తర్వాత రెండవ షెడ్యూల్ కు సంబంధించిన షూటింగ్ పునః ప్రారంభించే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వచ్చాయి. దసరాకు సినిమా యొక్క ఇంట్రెస్టింగ్ అప్డేట్ ను కూడా ఇస్తారంటూ వార్తలు వచ్చాయి.ఇటీవలే మహేష్ బాబు మాతృమూర్తి ఇందిరా దేవి గారు మృతి చెందారు. దాంతో మహేష్ బాబు త్రివిక్రమ్ కాంబోలో రూపొందుతున్న సినిమా దసరా సర్ ప్రైజ్ ఏమీ ఉండక పోవచ్చు అంటూ ఇండస్ట్రీ వర్గాల ద్వారా సమాచారం అందుతోంది. ఐతే ఈ ప్రస్తుతం ఈ సినిమా గురించి ఒక ఆసక్తికర ప్రచారం జరుగుతోంది. ఈ సినిమా నిర్మాణ వ్యవహారాలు చూసుకుంటున్న నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ ఐటం సాంగ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.నాగ వంశీ నిర్మాణంలో రూపొందిన స్వాతిముత్యం సినిమా ఈ దసరాకి విడుదల కాబోతున్న విషయం తెల్సిందే. స్వాతిముత్యం సినిమాకు సంబంధించిన ప్రమోషనల్ ఇంటర్వ్యూలో నాగవంశీ మాట్లాడుతూ మహేష్ బాబు.. త్రివిక్రమ్ కాంబోలో రూపొందుతున్న ఎస్ఎస్ఎంబీ28 సినిమా గురించి స్పందించాడు.అభిమానులతో పాటు యూనిట్ సభ్యుల్లో చాలా మంది ఈ సినిమాలో ఐటం సాంగ్ ఉండాలని కోరుకుంటున్నారు. ఆ విషయమై త్రివిక్రమ్ గారికి విజ్ఞప్తి చేశాం. ఒక మంచి మాస్ ఐటం సాంగ్ కావాలని చేస్తున్న డిమాండ్ విషయంలో త్రివిక్రమ్ ఆలోచనలో పడ్డారు అనేది నాగవంశీ మాటలు.ఇప్పటి వరకు త్రివిక్రమ్ తన సినిమాల్లో ఐటం సాంగ్ జోలికి వెళ్లలేదు. సెకండ్ హీరోయిన్ కామన్ గా ఉంటున్నట్లుగానే ఐటం సాంగ్ లేక పోవడం త్రివిక్రమ్ సినిమాలో కామన్ గా జరుగుతుంది. ఇప్పుడు అ సెంటిమెంట్ ను బ్రేక్ చేసి టైటిల్ ను పెట్టాలని భావిస్తున్న త్రివిక్రమ్ ఐటెం సాంగ్ విషయంలో కూడా తన సెంటిమెంట్ ను బ్రేక్ చేస్తే పోయేదేముంది అన్నట్లుగా త్రివిక్రమ్ అభిమానులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.


## 'బాహుబలి' కోసం అప్పుడలా ఎగబడి.. ఇప్పుడేమో




దేశం మొత్తం గురించి ప్రస్తావించేటపుడు కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు అనే మాట ప్రస్తావిస్తుంటాం. కశ్మీర్లో కొన్ని రోజుల ముందు వరకు థియేటర్లు అందులో సినిమాల ప్రదర్శనలు లేవు కాబట్టి దాన్ని పక్కన పెడితే.. దేశం మొత్తాన్ని ఒక ఊపు ఊపేసిన సినిమా ఏద అంటే మరో మాట లేకుండా 'బాహుబలి' పేరే చెప్పాలి. ఇన్నేళ్ల ఇండియన్ ఫిలిం హిస్టరీలో ఆ సినిమా స్థాయిలో మరేదీ రీచ్ సాధించలేదు అంటే అతిశయోక్తి కాదు.'షోలే' లాంటి సినిమాలు కూడా దేశమంతా బాగానే ఆడాయి కానీ.. మరీ 'బాహుబలి' స్థాయిలో దేశం నలుమూలలకూ విస్తరించలేదు. కానీ 'బాహుబలి: ది కంక్లూజన్' మాత్రం దేశంలో థియేటర్ ఉన్న ప్రతి చోటకు వెళ్లింది. అసాధారణ స్థాయిలో వసూళ్లు రాబట్టింది. మా సినిమానే గొప్ప ఇంకెవరి సినిమాలూ మాకు పట్టవు అన్నట్లు ఉండే తమిళ ప్రేక్షకులు సైతం ఈ సినిమా కోసం ఎంతగానో ఎగబడ్డారు. ఇప్పటికీ తమిళనాడులో అత్యధిక వసూళ్లు సాధించిన చిత్రాల్లో 'బాహుబలి' ఒకటి.ఐతే అప్పుడు ఆ సినిమా కోసం అంతగా ఎగబడి దాన్ని కొనియాడిన తమిళ ప్రేక్షకులు ఇప్పుడు మాత్రం ఆ సినిమాను కించపరిచే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా అక్కడి సినీ సమీక్షకులైతే నేరుగా పరోక్షంగా 'బాహుబలి'ని విమర్శిస్తున్నారు.'పొన్నియన్ సెల్వన్' సినిమా గురించి చెబుతూ.. ఇందులో అసదర్భంగా ఐటెం సాంగ్ లేదు. మైండ్ లెస్ మాస్ ఎలవేషన్లు లేవు.. వాస్తవ విరుద్ధమైన యాక్షన్ బ్లాక్స్ అతిశయోక్తులు లేవు.. కేవలం జరిగిన చరిత్రను అద్భుత రీతిలో కళ్లముందుకు తీసుకొచ్చాడు మణిరత్నం అంటూ పరోక్షంగా 'బాహుబలి'ని విమర్శిస్తున్నారు.కొందరైతే నేరుగా 'బాహుబలి' పేరు పెట్టి 'పొన్నియన్ సెల్వన్' అలాంటి మసాలా మూవీ కాదు.. ఇదొక క్లాసిక్ ఒరిజినల్ ఫిలిం అంటూ తమ సినిమాను లేపుకొంటున్నారు. అప్పుడు ఆ సినిమాను నెత్తిన పెట్టుకుని ఇప్పుడు తమ సినిమా తమిళనాడును దాటి ఇంకెక్కడా పెద్దగా ప్రభావం చూపకపోవడంతో అసూయ పడి ఈ కామెంట్లు చేస్తున్నట్లుందే తప్పు.. 'బాహుబలి'ని ఇప్పుడు అకారణంగా నిందించడం తక్కువ చేసే ప్రయత్నంలో అర్థం లేదనే చెప్పాలి.

## ఊరమాస్ లుక్కు..ఇది బ్లాక్ బస్టర్ కిక్కు!

ఈ మధ్య హీరో అందాల రాముడు.. ఆరడుగుల అజాను బాహుడంటే ఎవరూ పట్టించుకోవడం లేదు. జనాల్లో నుంచి వచ్చిన వాడు.. ఊర మాస్ లుక్ తో రియలిస్టిక్ గా కనిపించే వాడైతే.. అలాంటి కథలతో వస్తే ప్రేక్షకులు అమితంగా ఇష్టపడటమే కాకుండా ఆ తరహా కథలకు బ్రహ్మరథం పడుతున్నారు. దీంతో చాలా వరకు ఈ మధ్య వచ్చిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ హిట్ లు గా నిలవడమే కాకుండా సదరు హీరోలకు పాన్ ఇండియా స్టార్ లుగా




గుర్తింపుని తెచ్చిపెట్టాయి.దీంతో ఇదే సరికొత్త ట్రెండ్ గా మారి ఊరమాస్ లుక్కు.. బ్లాక్ బస్టర్ కిక్కుగా మారిపోయింది. స్టార్ డైరెక్టర్ సుకుమార్ తెరకెక్కించిన 'రంగస్థలం' నుంచే ఈ ట్రెండ్ మొదలైంది. ఈ మూవీలో రామ్ చరణ్ ఊరమాస్ పాత్రలో గళ్ల లుంగీ మాసిన గడ్డంతో చిట్టిబాబు పాత్రలో కనిపించిన విషయం తెలిసిందే. తొలి సారి చరణ్ అలా మాసీవ్ లుక్ లో పక్కగా గ్రామీణ యువకుడిగా కనిపించడం.. కథ కథనాలు ఆసక్తికరంగా వుండటంతో ప్రేక్షకులు ఈ మూవీకి బ్రహ్మరథం పట్టారు.ఇక ఈ లుక్ కి మరింత రగ్డ్ టచ్ ఇస్తూ 'కేజీఎఫ్ చాప్టర్ 1'లో కన్నడ స్టార్ యష్ గని కార్మికుడిగా రఫ్ లుక్ లో కనిపించి ఆకట్టుకున్న విషయం తెలిసిందే. ఈ మూవీ నుంచి ఈ తరహా క్యారెక్టర్ల ట్రెండ్ మరీ ఎక్కువైంది. ఆ తరువాత ఇదే ఫార్ములాని ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ కూడా ఫాలో అయ్యాడు. 'పుష్ప'లో బన్నీ గంధపు చెక్కలు నరికే కూలోడిగా మాసిన గడ్డం. గళ్ల లుంగీలో రస్టిక్ లుక్ లో కనిపించి తనదైన స్టైల్లో ఆకట్టుకోవడమే కాకుండా ఈ మూవీతో పాన్ ఇండియా స్టార్ ల జాబితాలో చేరిపోయాడు.దేశ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఈ మూవీకి ప్రస్తుతం సీక్వెల్ చేస్తున్నారు. 'పుష్ప 2' పేరుతో రూపొందనున్న ఈ భారీ పాన్ ఇండియా మూవీ త్వరలోనే సెట్స్ పైకి వెళ్లబోతోంది. ఫస్ట్ పార్ట్ లో లుక్ మేనరిజమ్స్ సినిమా విజయానికి ప్రధాన భూమిక పోషించడంతో ఇటీవలే 'పుష్ప 2' కోసం ప్రత్యేకంగా లుక్ టెస్ట్ ని పూర్తి చేశారు. అక్టోబర్ 10 నుంచి ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ భారీ స్థాయిలో ప్రారంభం కాబోతోంది. ఇందులోనూ బన్నీ మాసీవ్ అవతార్ లో కనిపించబోతున్నారు.ఇక 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్ నీల్ ప్రస్తుతం పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ తో హై వోల్టేజ్ యాక్షన్ డ్రామా 'సలార్' ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఈ మూవీలో ప్రభాస్ రగ్డ్ లుక్ లో పూర్తి మాసీవ్ అవతార్ లో కనిపించబోతున్నడని ఇప్పటి వరకు విడుదల చేసిన ఫస్ట్ లుక్ పోస్టర్స్ తో స్పష్టమైంది. ఇప్పుడు ఇదే పంథాని నేచురల్ స్టార్ నాని కూడా ఫాలో అవుతున్నాడు. నేచురల్ స్టార్ నాని నటిస్తున్న లేటెస్ట్ యాక్షన్ డ్రామా 'దసరా'. శ్రీకాంత్ ఓదెల దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ మూవీలో నాని బొగ్గు గని కార్మికుడిగా కనిపించనున్న విషయం తెలిసిందే.శనివారం విడుదల చేసిన నాని లుక్ అందరిని ఆశ్చర్యానికి గురిచేస్తోంది. ఊర మాసీవ్ అవతార్ లో ఒంటినిండా మసితో నాని రస్టిక్ లుక్ లో పక్క పల్లెటూరి యువకుడిగా కనిపిస్తున్నారు. ఇంత వరకు క్లాస్ లుక్ లో కనిపించిన నాని ఒక్కసారిగా 'దసరా' కోసం రస్టిక్ లుక్ లో ఊరమాసీవ్ అవతార్ లోకి మారిపోవడం ఆకట్టుకుంటోంది. నాని నటిస్తున్న 'దసరా' 2023మార్చి 30న వరల్డ్ వైడ్ గా ఐదు భాషల్లో రిలీజ్ కాబోతోంది. అందిలాగే నాని కూడా రస్టిక్ లుక్ బ్లాక్ బస్టర్ కిక్కుని సొంతం చేసుకుంటాడో లేదో చూడాలి.

## సూర్య, మిల్లర్‌ను కాదని రాహుల్‌కు.. జుట్టు పీక్కున్న అభిమానులు

టీమిండియా, సౌతాఫ్రికా మ్యాచ్ చూసిన వారెవ్వరైనా ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు ఎవరికి వస్తుందంటే కచ్చితంగా రెండు పేర్లు చెబుతారు. అయితే సూర్యకుమార్..లేదంటే 'కిల్లర్' మిల్లర్. కానీ అనూహ్యంగా ఈ ఇద్దరికి కాకుండా టీమిండియా వైస్ కెప్టెన్ కేఎల్ రాహుల్‌కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ రావడంతో అంతా ఆశ్చర్యపోయారు. అలా అని రాహుల్ ప్రదర్శనను తీసిపారేయలేము.28 బంతుల్లోనే 5 ఫోర్లు, 4 సిక్సర్లతో 57 పరుగులు సాధించాడు.కానీ




రాహుల్ కంటే సూర్యకుమార్ ఇంకా బాగా ఆడాడు. కేవలం 22 బంతుల్లోనే 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 61 పరుగులు చేశాడు. అలా కాదనుకుంటే దక్షిణాఫ్రికాను దాదాపు గెలిపించినంత పనిచేసిన మిల్లర్‌కు అయినా ఇవ్వాల్సింది.. అందునా అతను ఏకంగా సెంచరీతో మెరిశాడు. ఇదే ఇప్పుడు అభిమానుల్లో సందేహం రేకెత్తించింది. ఏ లెక్కన కేఎల్ రాహుల్‌కు అవార్డు ఇచ్చారో అంతుపట్టడం లేదని జుట్టు పీక్కుంటున్నారు.అవార్డు అందుకున్న అనంతరం ఇదే విషయమై కేఎల్ రాహుల్ స్పందించాడు."నాకు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ దక్కడం ఆశ్చర్యంగా ఉంది. సూర్యకుమార్ యాదవ్ అద్భుతంగా బ్యాటింగ్ చేశాడు. అతనే ఈ అవార్డుకి అర్హుడు. అతనే మ్యాచ్ స్వరూపాన్ని మార్చేశాడు. మిడిల్ ఓవర్లలో సూర్యలా బ్యాటింగ్ చేయడం చాలా కష్టమైన విషయం. అయితే సూర్యకుమార్ మాత్రం చక్కగా ఆడాడు. ఒకవేళ సూర్యకు ఇవ్వకపోతే.. మిల్లర్‌కు ఇచ్చినా బాగుండేది. జట్టు ఓడిపోయినా సెంచరీతో ఆకట్టుకున్నాడు. కానీ అవార్డు నాకు ఎందుకు ఇచ్చారో ఇప్పటికి అంతుచిక్కడం లేదని పేర్కొన్నాడు.సూర్యకుమార్ కంటే డేవిడ్ మిల్లర్‌కు అవార్డు ఇస్తే ఇంకా ఎంతో బాగుండేదని చాలా మంది అభిప్రాయపడ్డారు.చాలా సందర్భాల్లో ఓడిపోయిన టీమ్ ప్లేయర్లకు 'మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డులు ఇవ్వడంచూశాం.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY **AVULA VIJAYA BHASKARA REDDY** PRINTED AT **SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.**
**PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190**